శ్రీ

ఆంధ్రసాహిత్య

పరిషత్పత్రిక.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy·)

సంపుటము. ౨౩ { భావనామసంవత్సరము. ఆశ్వయుజకార్తికమాసములు. } సంచిక ౪.



కాకినాడ:

కొత్తపల్లి సూర్యారావుచే బరిషత్కార్యాలయమునఁ

బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు. 3-౦-౦.

విడిసంచిక రు ౦-౮-౦.

1934.

విషయసూచిక.

సేతుబంధకావ్యభూమికలో ౧౬౩-౧౭౦ పుటలను, ౧౫౩-౧౬౦ అని దిద్దుకొనవలెను.

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౩. { భావనామసంవత్సరము. ఆశ్వయుజకార్తికమాసములు. } సంచిక ౪.

శ్రీహర్షుఁడు—నాగానందము.

— ద్వివేది సూర్యనారాయణగారు—కొవ్వూరు. —

శ్రీమన్నాటకకవులలోఁ బ్రసిద్ధిఁజెందిన కవితిలకుఁడు శ్రీహర్షుఁడు. ఈతఁడు క్షత్రియకులజుఁ డని ప్రతీతి. అంతియఁ బృథ్వీపతి యనియుఁ: ఈతఁడు "ప్రియదర్శిక, రత్నావళి, ప్రకృతమగు నాగానందము" అను మూఁడునాటకముల రచించెను. పై నాగానందమందలి సూత్రధారుని "అస్మత్స్వామినా హర్షదేవేన అపూర్వవస్తురచనాలంకృతం విద్యాధరచక్రవర్తిప్రతిబద్ధం నాగానందం నామ నాటకమ్" అనువాక్యమును "ఉష్ణీషే"త్యాది రెండుమూఁడుశ్లోకములలోని సూచనలును నీ శ్రీహర్షుఁడు రాజనియే సాక్ష్యమిచ్చుచున్నయవి. పైఁబేర్కొనఁబడిన నాటకత్రయము నేకకర్తృకము కాదని యొకకింవదంతి కలదు. దానికిఁ జేయూఁతగా-మమ్మటుఁడు తనకావ్యప్రకాశికయందు "ధావకుఁ డనునొకకవి రత్నావళిని రచియించి శ్రీహర్షకవిరాజునకుఁ గొంతధనమున కమ్మె" నని యు "హర్షకర్తృకముగా నది ప్రకటింపఁబడియె" ననియు వ్రాసియున్నాఁడు." అని Professor Macdonell అను నొకసుప్రసిద్ధుని "History of Sanskrit Literature" అనుగ్రంథమునఁ గాన్పించుచున్నయది, కాని, నాటకత్రయమందలి శైలిని గమనింప నేకశైలిని గాన్పించుటయేకాక 8 వ శతాబ్దమున జీవించియున్న దామోదరగుప్తుఁ డనువాఁడు తనకుట్టనీమతమున రత్నావళి రాజుచే వ్రాయఁబడినట్లు సుస్పష్టముగ

వ్యాఖ్యానించియున్నాఁడు. ఇంతియగాక "ఇత్సింగ్" అను చీనాదేశీయుఁడు "నాగా
నందనాటకము హర్షుఁడు వ్రాసినాఁడని యొకచో వ్రాసె ననియుఁ గొండొకసంద
ర్భమునఁ బైసుప్రసిద్ధునిచే వ్రాయఁబడియెను. రెండునాటకముల రచియింప సామ
ర్థ్యముగల శ్రీహర్షుఁడు స్వీయగ్రంథములఁ బోలు నొకగ్రంథమును గొని తృప్తించె
ననుట కన్న వేఱె తెలివితక్కువ గానరాదని కొందఱు సాహసించి వాక్రుచ్చుచు
న్నారు. సత్యమఱయ నంతియ:-ఇఁక గతానుగతికముగా నీకవికాలము నొకవా
క్యమునఁ జొప్పి నాటకము స్పృశింతు. పైవిషయముచేఁ గావ్యప్రకాశిక వ్రాసిన
మమ్మటునికంటెను, 8 వ శతాబ్దమున జీవించిన దామోదరగుప్తునికన్నను చీనా
కోవిదునికన్నను కొద్దియేని ప్రాచీనుఁడు గాని యర్వాచీనుఁడు మాత్రము కాఁజా
లఁడనియేకాని యీతనిపుట్టినసంవత్సరము విశదముగాఁ దెలియకున్నది.

ఇఁక నైషధకర్తయు నీతఁడు నొకరా! కాదా! యనుసంశయ మొందు
హర్షనామశ్రవణముచేఁ బుట్టకమానదు. అతని కవితాకళికను నీనాటకకర్తకవితా
కళికను సహస్రాంశము భేదముగాన్పట్టు. "అశేషశేముషీమోషమమాష మశ్నామి
మాతుల!" అని కావ్యకర్త. "రత్నాకరాదృతే కుత శ్చంద్రలేఖాయాః ప్రసూ
తిః" అని నాటకకర్త. ఇరువురకుఁ గలయంతరమును బాలకమహాశయు లూహిం
త్రుగాక! మఱియు నైషధమున సర్గాంతమందలి "శ్రీహర్షం కవిరాజ" ఇత్యాది
శ్లోకమునఁ దనచేసిన చింతామణీత్యాదిగ్రంథములఁ బేర్కొనెను. అందు నాటక
కర్తృత్వ మెచ్చటనుఁ గాన్పింపదు. ఇంతియగాక నైషధకర్త శ్రీశంకరాచార్యుని
తో వేదము పౌరుషేయ మని ప్రథవాదన గావించినట్లును, అం దతనిజయించిన
ట్లును దత్పాపనివారణకై నైషధముఁ గావింపఁబడినట్లునుఁ గొండొకయితిహాస
ముఁ గలదు. అట్టిహర్షుఁడు తాను జైనుఁ డయినట్లు "మొట్టమొదటి శ్లోకమున
"బుద్ధో జినః పాతు వః" అని చెప్పి, ప్రథమాంకమున నాయికచే గౌరీపూజనుఁ
గడుంగడు భక్తితోఁ జేయించెను. జైనమతస్థులలోనఁ గూడ నీశ్వరనిరీశ్వరవాదు
లుండుటచే నందు నీశ్వరవాది యను జైనమతస్థునివలె సూచించుకొనినాఁడు.
కాన పై శ్రీశంకరజేత యగుహర్షుఁడు వే అనియు నాటకకర్త వే అనియు స్పష్ట
మగుచున్నయది.

మఱియు నింకొకవిశేషము—మనహర్షకవిగారు తాము నాటకము వ్రా
యుచు నాటకకవిమూర్ధాభిషిక్తుఁ డగుకాళిదాసునిం దనడెందమున నొకచో భద్ర
పఱచికొనివ్రాసినట్లు దోఁచు-చూడుఁడి:-శాకున్తలలో నాయికాసఖు లిరువురు.

అందు నొకతెపేరు ప్రియంవద. ప్రకృతమునను నిపుణిక. ఇందు నొకయామె పేరు చతురిక. ప్రియంవదను గాళిదాసు శకుంతలచే అవిశేభిగింపుసమయమునను, నవమల్లికాసహకారములప్రశంసలోను, "అత ఏవ త్వం ప్రియంవదాసి" అని కొన్నివిలాసవాక్యములఁ బలికించెను. ప్రకృతకవిగారు మలయవతిచే "సత్యం హంజే, అత ఏవ చతురికాసి త్వమ్ కిం తే పరం ప్రచ్ఛాద్యతే" ఇత్యాది భాషింపఁజేసినాఁడు. ఇట్టివియు నొకదోషములోఁ గొందఱులెక్కింతురు. కాని రసపోషణలో నిమగ్నుఁడైనకవి కవి లెక్కగావనియు, "భావము గన్నవారెవరు ? భావజగమ్ము ననంతమాపయిన్" ఇత్యాదికము లాప్పై వారిని సమాధానపఱుపకపోవు. హాస్యమునుభోషించుటకు నావిదూషకునకు నీవిదూషకునకు సరిపోవును, జూడుఁడు. జీమూతవాహనునకు వైవాహికముహూర్తముంచి రాజుగారిసమక్షమున "హీ, హీ, సంపూర్ణా మనోరథాః ప్రియవయస్యస్య, అథవా నహి నహి, భవత్యాః మలయవత్యాః, అథవా నైతయోః మమైకస్య బ్రాహ్మణస్య." అని కొంతకాళిదాసువలె నవ్వించినాఁడు ప్రేక్షకులను.

"మధుర మివ వదన్తి స్వాగతం భృంగశబ్దైః" శాకుంతలపోకడ—నాయికతో రాజు- "శ్రమ మలం తపస్సైవ గతా పునః కిమితి సంభ్రమకారిణి ఖిద్యసే" దుష్యంతుఁడు నొక్కట నీరీతి ననుకొనును—

మలయవతి-"ఏకతో గురువచనం అన్యతో దయితదర్శనసుఖాని"

గమనాగమనవిమూఢ మద్యాపి డోలాయతే హృదయమ్.

దుష్యంతుఁ డొక్కచో వివాహసమయమున నిట్లేసందేహించి తుదకు "అథవా సందేహేన" అని సందేహనివృత్తి సల్పుకొనును.

కాళిదాసు-"చీనాంశుక మివ కేతోః ప్రతివాతం నీయమానస్య"

హర్షుడు- "అద్యాపి డోలాయతే హృదయమ్."

కాళిదాసుని తపోవనచ్ఛాయలు.

హర్షుఁడు- "దక్షిణం స్పన్దతే చక్షుః"

"సురభిహరిద్గంధగర్భితోద్దామధూమనిర్గమం"

"అనుద్విగ్నసుఖనిమణ్ణశ్వాపదగణం సవిశేషఫలస్నిగ్ధపావనవిశోభి తపోవనం"-భవభూతిపోలిక.

శైలీభేదముమాత్రము చాలఁగలదు—

"తాపసకుమారికాపూర్యమాణబాలవృక్షాలవాలస్య తపోవనస్య"

"ఈషద్వల్గితకంధరాః, సుఖనిమీలితలోచనాపి, ఆకర్ణయన్త ఇవ హరిణాః"

"దన్తాన్తరాళస్థితతృణకబలచ్ఛేదశబ్దమ్" ఇత్యాది హరిణాదివర్ణనల నచ్చటచ్చట- కాళిదాసునిపోలికలం జూపుచు లలితభావహృదయంగమన రచనతో నిదిగాన్పించు.

ఈకవి జ్యోతిశ్శాస్త్రజ్ఞుడనియు సంగీతవేత్తయనియు, పైంగాంచోంచుచున్నయది.

"ఉష్ణీషే"త్యాది శ్లోకముం జూడందగును. జ్యోతిర్విద్యకు - అతోద్యానుగతోచ్చ వాద్యవిధయః సమ్యక్ప్రయోగ్యతాః సంగీతమున కుదాహృతము—

నాటకమధ్యమునం బతాకాస్థానములపట్ల (కావ్యార్థసూచనలు) నతిజాగరూకుండైనాండు కవి. మొట్టమొదట ననన్యాదృశఘణితి నాటక మారంభమయినలోం గథకుం దావిచ్చినరీతిం జూడుండు. "వనం యా మ్యహ మద్యైవ యథాజీమూతవాహనః-కథాసూచనకు-"మన్యే ఇహ వసతీ మస్మాకం నివృత్తిః" ఇట్టివి చాలం గలవు. విసువుకతమున విరమింతు.

మఱియు నీకవిమీంద నొకదోష మారోపింపక తీరకున్నది. ఏమన:— నాయికానాయకులకు ముందుగా దృజ్మనస్సంగాదులం గల్పించుటకు గౌరీపూజ చేయుసమయమున నతివిరాగియైనరాజును నామెముందు దింపుట యుక్తమైన కల్పనమే. కవిగారి పాత్రపోషణాసైకుషియే, కాని, తత్క్షణము తొట్రుపడినది గాంబోలు కవిహృదయము. చిన్నకళంక మొందు తెచ్చినాండు. మొదటినుండియు "వాసోర్థం దయయైవ"ఇత్యాదులచే రాజును బహువిరాగివోలెం జూపి హాస్యగానిమాటలకు లోంబడంజేసి అవస్థాపరిణామముం జూపకయే తత్క్షణము నతాత్తుగా నావిరాగునిచే,

"అనయా జఘనాభోగభరమన్థరయా తయా
అన్యతోపి వ్రజన్తోమే హృదయేనిహితం పదమ్" ఇత్యాది శృంగారసాధారణమైన భేషజముల నంతలో నవ్యవధానముగం గల్పించెను. ఇంతియగాక-

"విదూషకః-(అనిచ్ఛన్తమపి నాయకం బలా దాకృష్య)..."స్వస్తి భవత్యై" ఇత్యాదినిగల్పించి రసమును గూలంద్రోయుట యుక్తము గానేరదు.

ఆకల్పనయే గాని మఱియొక పాత్రచేం జూపించిన నింతకంటె బాగుగ నుండునేమో, కాని, పీని కాయధికారమిచ్చుట నసమంజసముగాం దోంచును.

"గుడిలోమెల్ల" యనునట్టిసందర్భమున

...."యావనం

భక్త్యా యాతి యదీర్థమేవ పితరౌ శుశ్రూషమాణస్య మే॥-
భూపరిపాలకుఁడైన మహారాజున కింతవైరాగ్యమును వర్ణించినను జ్ఞానవైరాగ్యమును దాటింపలేదుకావున సామంజసత్వ మొప్పు.

"స్వశరీరం ప్రభృతి సర్వం పరార్థమేవ మయా పరిపాల్యతే" "న్యాయ్యే వర్త్మని యోజితాః ప్రకృతయః" ఇత్యాదిచే లౌకికవైరాగ్యమును జెప్పించెను గావుననే రాజ్యము భ్రష్టముకాలేదని సూచించుటయు నాయికానాయకపోషణలోని మనీషితాచాతుర్యము-ఏతాదృశమైన రసాదిపోషణలసమష్టియే నాటకరాజము.

ఇందలిసౌహార్దరచనను గొంత యనుకొనుట యుక్తమై యున్నది కాన నద్దియుఁ గొంత యనుకొందముగాక.—

"కిం మధుమదనోవక్షఃస్థలేవ లక్ష్మీ మనుద్వహన్ నిర్వృతో భవతి"

"చన్దనలతాగృహ మిదం సచన్ద్రమణిశిలా మపి ప్రియం నమమ."

"చన్ద్రాననయా రహితం చన్ద్రికయా ముఖమివ నిశాయాః"

"నిర్వ్యూఢత ఇవానేన ముఖచన్ద్రోదయేన తే"

ఏతద్బాష్పాంబునా సిక్తం చన్ద్రకాన్తశిలాతలమ్"

ఇత్యాది హృద్యములైన బీజములు ముత్తియములభాతి మధ్యమధ్యను నాటఁబడి వెలుఁగొందుచున్నయవి.

ఈహర్షునకు—"ప్రియాసన్నిహితైవేయం సంకల్పస్థాపితా పురః
దృష్ట్వా దృష్ట్వా ప్రలిఖ్యైనాం యదితశ్చోత్రవిస్మయః"

అని యొకపంచజాతీయవర్ణికను దెప్పించి మలయవతిచిత్తరువు నొకదానిని గల్పించెఁ గానఁ గొంతచిత్రకళాప్రవేశ మున్నదని యనుమానించుట కనువుపడుచున్నది. నాయిక సత్కులప్రసూత యని తెల్పుటకు నాయకునియం దొకశంకను గల్పించి "చతురికే జ్ఞాతం ఖలు కథావసానం త దేహి తావత్" అని యనిపించి చతురికచే "అన్యాదృశ మస్యాఃహృదయం ప్రేక్షే తన్నగమిష్యామి ఇహైవాపవారితా ప్రేక్షే కి మేషా ప్రతిపద్యతే" అని రసాలవృక్షచ్ఛాయను చతురికను మాటువెట్టి నాయికకు నుబికియవస్థవఱకును జూపించి యామెచేఁ బాతివ్రత్యములోని యేకాగ్రతను జగమునకు వెల్లడింపఁజేసెను. దీన నిందలిచతురికయుఁ గడుసమర్థురాలు.

ఇఁక నొకసంగతి. మిత్రావసునిరాక నెఱిఁగి పంచజాతీయవర్ణికారచితమైన నాయికాచిత్రమును నొక లేఁతయరఁటియాకులోఁ గప్పించిన కవి విధా

షక దృష్టి కడుఁ బ్రశంస్యము. మఱియు మహాసత్త్వ, గంభీర, అవికత్థన, దయాళు, రూపకగుణములు నాయకాలక్షణమున ధీరోదాత్తునివి గాన నయ్యవియు నిట నుండె ననుటకుఁ గాఁబోలు. ఇంతవఱకు మలయవతీవ్యామోహహేతుఁడైన రాజును మిత్రావసువుతోఁ "నశక్యతే చిత్త మన్యతః ప్రవృత్తమ్ అన్యతః ప్రవర్తయితుమ్" అని పల్కించెను, కాని "కథం ప్రత్యాఖ్యానలఘు ర్మిత్రావసుః పునరపి మంత్రయతే" అని ముగ్ధా నాయికఁబోలెఁ జూపుచున్నాఁడు మలయవతిని—

వెనుక కవిమీఁద నారోపించిన దోషమువంటిది మఱి యొకటియు దాని పరిహారమును—

ఇందు నాయకుఁడు, జీమూతవాహనుఁడు, ధీరోదాత్తుఁడు. నాటకనాయకుఁడు. మహాసత్త్వత్వాదిగుణవిశిష్టుఁడు, ధీరోదాత్తుఁడు, అని ధనంజయాది లక్షణకర్తలు నుడువుదురు. "ఔదార్య ముండుట—అని నాయకలక్షణమందలి నిష్కృష్టార్థము. అయ్యౌదార్యము విజిగీషువునియందుఁ గాన్పించు. మననాయకునకు విజిగీషుత్వ మెట్లు?

"అయాసః ఖలు రాజ్య ముజ్ఝితగుణః తత్రాస్తి కశ్చి ద్గుణః" ఇత్యాదులచే నాయకుఁడు మహాశాంతుఁడు వోలెను నిర్జిగీషువువోలెను జూపుచున్నాఁడు. ఇది యెట్లు? అని ధనంజయుఁడు దశరూపకమున శంకించియున్నాఁడు. కాని వీతరాగుఁడు నాయకునిచే నట్టిమలయవతీసాహార్ద్రాభివర్ణనముఁ జూపించిన కవి యీపాటిదానికిఁ దగఁడా? అనుశంకకుఁ దావున్న దిచట. కాని మహాభాగుఁడు ధనంజయుఁడే యద్దానిని సమర్థించుకొని తృప్తిపడుచున్నాఁడు. అది యిట్లు. ఎవఁడు శౌర్యత్యాగదానాదులచే నితరుల నతిశయించునో వాఁడు విజిగీషువు. కాని యొరుల కపకారాదులచే నర్థమును గ్రహించెడువాఁడు విజిగీషువు కాఁడు. అని కొంత ముచ్చటించుచు మనజీమూతవాహనుఁడు నితరులకై ప్రాణములఁ ద్యజించువాఁడు, కాన, లోకులను నతిశయించుచున్నాఁడు. కాన నుదాత్తతకు లోటు లేదు. కావున "అయాసః ఖలు" ఇత్యాదులలో విషయసుఖపరాఙ్ముఖత్వము నిశ్చయమైనను కేవలస్వార్థపరు లగుపక్షులముందు నిరభిలాషులైన మహాత్ములే జిగీషువులు-చూడుఁడి:—

నాగానందము- స్వసుఖనిరభిలాషః ఖిద్యసే లోకహేతోః
ప్రతిదిన మథవా తే వృత్తిరేవం విధైవ

అనుభవతి హి మూర్ధ్నా పాదప స్తీవ్ర ముష్ణం
శమయతి పరితాపం ఛాయయా సంశ్రితానామ్.

ఇది గరుడుఁడు నాగులను దినదినము భక్షించుటఁ జూచి మననాయకుఁడు జీమూతవాహనుఁడు-ఉపాయాంతరముచే వాని కాహారమైన సమయమున గరుడునితో నిస్సందేహముగఁ దన్ను భక్షింపు మని యత్యుదాత్తబుద్ధితోఁ జెప్పెను. ఇందలి యుపమానము కడు రామణీయకము. "మండుటెండను పైని భరించుచు-ఆశ్రయులకుఁ బరితాపము బోఁగొట్టు చెట్లు లేవా? కాన నే నట్టివాఁడ గాన నన్ను భక్షించినను నే విచారింపను." అని కొంత యుపన్యసించి గరుడుని తుట్టతుదకు జయించి విజిగీషువగును. కాన నీతని యౌదాత్త్యమునకు నాయకత్వమునకు లోటించుక గానరా దని కడు యుక్తియుక్తముగా సమర్థించెను. పై విషయము ధనంజయునిరచనలోని నిష్కృష్టార్థమునకుఁ దెనుఁగని యూహించుకొనఁ బ్రార్థితులు.

ఇఁక నీతనికవితలోఁ గొంత భావోద్రేకము- భావకవులభాషలో (లోకములో) కవిత్వ మని దీనినే వాడుదురు, చూడుఁడి-

"నఖలు నఖలు ముగ్ధే సాహసం కార్యమీదృక్
వ్యపనయ కర మేత త్పల్లవాభం లతాయాః
కుసుమ మపి విచేతుం యోనసమ న్యే సమర్థః
కలయతి స కథం తే పాశ ముద్బంధనాయ.

ఇత్యాది సాలంకారశ్లోకములఁ జూడనగును-

శైలీప్రదర్శనార్థమై కొండొకశ్లోక ముదాహరించి యింతటితోఁ దృప్తింతు.

య ద్విద్యాధరరాజ్యవంశతిలకః ప్రాజ్ఞ స్సతాం సమ్మతః,
రూపే ణాప్రతిమః, పరాక్రమధనః, విద్వాన్, వినీతో, యువా,
యచ్చాసూనపి సత్యజేత్ కరుణయా సర్వార్థమభ్యుద్యత
స్తేనాస్మై దదతః స్వసారమతులా తుష్టి ర్విషాదశ్చమే.

ఇందలి మూఁడవపాదము కేవలము కావ్యార్థసూచనకై కల్పితము. కవిగారు కవిత్వము వ్రాయుటకై చెమటల నూర్చి రని సంతసించుచు దీని నింతటితో విరమించుచున్నాఁడను.

సర్వేశ్వరా.

రావిపాటి లక్ష్మీనారాయణగారు—గురజాల.

శా. చీమం జూచిన యంతఁ దోఁచెడు భవత్సృష్టిప్రభావం బహో
యేమీ యబ్బుర మింత చిన్నక్రిమి కే ట్లేరీతి నిర్మించినా
వో ముక్కుం గనులుం బదంబులు శిరంబున్ నాడులున్ శ్రోత్రముల్
రోమంబుల్ పలురోగముల్ రుధిరమున్ లోకేశ సర్వేశ్వరా. ౧

మ. ఇనచంద్రావనితారకల్ సకల మీవే కావె; నీమాయచేఁ
దమబోలెం బరునెంచుటల్ సహజమా; దానన్ నిరాకార నిన్
మనుజాకారముగా నరుండు దలఁచున్; సర్వాత్మ నిన్నెన్నుచో
శునకాకారముగా నిను న్శునక మెంచుంగాదె సర్వేశ్వరా. ౨

శా. నీకుం బుట్టిన పద్మమందు జనియించెన్ బ్రహ్మయుం చంద్రు నీ
యాకారం బది జ్యోతిరూప మనియం జద్దంబునన్ దీప మే
జోకం గన్పడుఁ బద్మమందు నటులం జూపట్టె జూనైన నీ
యాకారంబె విరించిగా నగుట శూన్యాకార తప్పేఁ గదా. 3

గీ. ఎట్టులైన నీమహిమంబు నెఱుఁగఁగోరి,తివిరిపెక్కుతావులయందుఁ ద్రిమ్మఱియును
నరయఁగ లేక నీవు నవ్యక్తుఁడ వని, భ్రమర మవ్యక్తరవమునఁ బాడుచుండు. ౪

సీ. నీమహితోన్నతి న్నీర మారయుట కావిరిరూపమునఁ బైకి వెడలి వెడలి
మొవరట్టువఱకును నేగి కన్గో లేక పదములెల్లనుఁ జల్లఁబడఁగ మెల్ల
గనుజాతి నలువంకలనుఁ బాఱి పలుతిప్పలనుఁ బడి కూడఁ గన్గొనఁగ లేక
భవదీయపరిమాణపారంబునైనఁ గభీరతనైన గాంభీర్యమైన
నరయఁగాఁ గోరి వారిధి యగుచుఁ బఱచి,భంగపడియుఁ గన్గొనఁ బటిమ లేక
నిఖిలమును బుస్బుదంబుచు నీవనంత,మంచు భంగముఖమున ఘోషించుచుండు.

గంగానదీసమీపదేశము నేలినభవనాగుఁడు పద్మావతీపురపాలకు లైననాగుల వంశములోనివాఁడై యుండవచ్చును. మొదటి రుద్రసేనునివిషయమై మఱికేమియుఁ దెలియదు. అతనికుమారుఁడైన పృథ్వీషేణుఁడు చిరకాలము రాజ్యముచేసెను. Vincent A. Smith పండితుఁడు నాచ్నలో (Nachna) దొరకిన యొకశాసనము (Gupta Inscrip. No. 53, 54, p. 233) ఈరాజు దని చెప్పుచున్నాఁడు. కాని యా Smith పండితుఁడు తాను వ్రాసినగ్రంథమందు మఱియొక పృథ్వీషేణుఁ డున్నాఁ డని చెప్పు Balghat శాసనములను లక్ష్యము సేయనట్లు కానవచ్చుచున్నాఁడు. ఈనాచ్నాశాసనము మొదటి పృథ్వీషేణుని కాలమందుఁ బుట్టినదా లేక రెండవపృథ్వీషేణుని కాలమందుఁ బుట్టినదా? ఆవిషయమును మనము విచారింపవలయును. శాసనాక్షరపంక్తియొక్క యాకారమును విచారింపఁగా రెండవపృథ్వీషేణునికాలమందుఁ బుట్టిన దని నేను దలంచెదను. ప్రత్యక్షరముయొక్క తలమీఁదనున్న చిన్నసున్నవలన నాలిపి యైదవశతాబ్దమునాఁటి దని మన మూహింపఁగానవచ్చును.

అజంతశాసనములోని యెనిమిదవశ్లోకము మొదటిపృథ్వీషేణుఁడు కదంబవంశపురాజైన కుంతలుఁ డను వానిని జయించె నని చెప్పుచున్నది. దానికిఁ దరువాతశ్లోకము బొత్తిగాఁ జెడిపోవుటచేఁ జదువశక్య మైనది కాదు. ద్వితీయరుద్రసేనుఁ డనుపేరు కానరాకుండ నున్నది. ఈరాజు గుప్తవంశములో నుదాహరణభూతుఁ డైన ద్వితీయచంద్రగుప్తునిపుత్రిక యగుప్రభావతిని వివాహ మాడెను. ఈవివాహము క్రీ. శ. 395 లో జరిగె నని Smith పండితుఁడు తలంచుచున్నాఁడు. (J. R. S. A. 1914 p. 326) ఇది యొప్పుకొనఁ దగి యున్నయది. ఈకాలమందే ద్వితీయచంద్రగుప్తుఁడు (Western Satrapas) పశ్చిమక్షత్రపుల రాజ్యమును వశపర్చుకొని వాకాటకరాష్ట్రమునకుఁ జేర్చెను.

K. B. పాఠక్పండితునిశాసనములలో (Ind. Antiquary 1962 p. 215) విధవ యగు ద్వితీయరుద్రసేనునిభార్య ప్రభావతీరాణి తనకుమారుఁ డగుయువరాజ దివాకరసేనుని బాల్యమందొకభూదానము చేసె నని చెప్పఁబడి యున్నది. ద్వితీయరుద్రసేనుఁడు వివాహమైన కొలఁదికాలములోనే మృతినొందె ననియు A. D. 400 సం॥ లో గుప్తచక్రవర్తి కొమార్తె ప్రభావతి వాకాటకరాజ్యమునకు రాజప్రతినిధిగా నేర్పడె ననియు మొదటిపృథ్వీషేణుఁడు కదంబరాజైన కుంతలు నోడించె ననియు నిదివఱకే చెప్పఁబడెను. కుంతలదేశము కదంబుల రా

జ్యము. బెలగామ్‌జిల్లాలో నున్న హాలిసీపట్టణ మొకప్పుడు పలాసిక యనునా
మాంతరము గలదియై కుంతలరాజ్యమునందుండెను. (Ind. Epigraphy XIII
p. 215). (Kadamba Inscriptions - verses 58-62) వాకాటకులు
కదంబులకుఁ బ్రత్యనంతరులు. వాకాటకరాజ్యము కృష్ణానదీతీరమం దున్నకర్నూ
లువఱకు వ్యాపించెను. కర్నూలుజిల్లాలో నున్న శ్రీశైల మను ప్రసిద్ధపుణ్యక్షేత్ర
మును మన మెఱుంగుదుము. చంద్రగుప్తుఁడను గుప్తరాజు పుత్త్రిక యగుచంద్రవతి
శ్రీశైలేశ్వరునికిఁ బ్రతిదినము మల్లికాకుసుమమాలిక నొకదానిని సమర్పించుచుం
డె నని స్థలపురాణమువలనఁ దెలియవచ్చుచున్నది. ఈవృత్తాంతము విష్ణుకుండి
వంశోత్పత్తిని దెలియఁజేయుటకు మిక్కిలి యుపయోగించునది. ఇందువలన నీవం
శమువారికి శ్రీశైలపతి యిలువేల్పనియు నీవంశమందుఁ బుట్టిన మొదటిరాజు మా
ధవవర్మ, విష్ణుకుండివంశమందుఁ బుట్టినరాజకుమారికను వివాహమాడె ననియుఁ
దెలిసికొనుచున్నాము. ఈరాజకుమారిక ప్రభావతికిఁ గాని రెండవరుద్రసేనుని
భార్యయు రెండవప్రవరసేనుని తల్లియు శివభక్తురాలును నగు చంద్రవతికిఁ గాని
కూఁతురో మనుమరాలో నై యుండుట కేవిధమై నసంశయము లేదని నేను దలం
చెదను. ఇప్పుడు హైదరాబా దని వ్యవహరింపఁబడు రాజ్యము నంతను నేలిన
వాకాటకవంశమువారు వాకాటకరాజకుమారిని వివాహముచేసికొనిన ప్రథమ
మాధవవర్మను వేంగిసింహాసనముపై నెక్కించుటవలన విష్ణుకుండినుల వంశములను
స్థాపించుటయందు నెఱవేఱుట ద్వితీయప్రవరసేనునికాలమందే ప్రాయికముగా
జరిగియుండవచ్చును.

యువరాజదివాకరసేనుఁడు రాజ్యసింహాసనము నధిష్ఠించెనో లేదో మన
కుఁ దెలియదు. ద్వితీయరుద్రసేనునికుమారుఁడు ద్వితీయప్రవరసేనుఁ డనునామ
ముతో రాజ్యపాలన మొనర్చె నని మనము నిశ్చయముగా నెఱుంగుదుము.
బాణకవి తాను రచించిన హర్షచరిత్రపీఠికలోఁ దనకంటెఁ బూర్వు లగు సుప్రసి
ద్ధమహాకవులను బేర్కొనుచు నీప్రవరసేనుఁడు సేతుకావ్యమును రచియించె నని
చెప్పెను. ప్రవరసేనుని రాజధాని ప్రవరపురము. ఇతఁడే దానిని నిర్మించినవాఁడై
యుండవచ్చును. ద్వితీయప్రవరసేనుఁడు జబ్బల్పూరునకు దక్షిణముగా నున్న దేశ
మును బరిపాలించె నని చెప్పుట కేవిధ మైన సందేహమును లేదు. అప్రదేశమం
దిపుడు నిరోని, ఇలిచపూరు, అను రెండుపట్టణములు లేచినయవి. నర్మదానది
గుప్తరాజులరాజ్యమునుండి ప్రవరసేనుని రాజ్యమును వేఱు చేసెను. చామక్

(నర్మాంకము) మహానదీతీరముం నున్నది. (Gupta Inscriptions p. 241.) వాకాటకరాజ్యము దక్షిణమునకుఁ జాలదూరము వ్యాపించిన దని యిదివఱకుఁ జెప్పియున్నాము. A. D. 450 లో వాకాటకరాజ్యమునకు సరిహద్దు లివి.—ఉత్తరమునను మహాప్రసిద్ధుఁడైన ప్రథమకుమారుఁడగు గుప్తుని యేలుబడిలోనున్న యుజ్జయినీరాజ్యమునుండి నర్మదానదివలన నిది వేఱుచేయఁబడెను. తూర్పున రామపూరనుసామంతరాజ్యము, దీనిని గుఱించి యిఁకముందు మాటాడెదము. మహాసుదేవుఁ డనురాజుయొక్క రాజధాని శరభపురము. విష్ణుకుండినుల రాజ్యము తూర్పుదక్షిణముగా నున్నది. దానిని మొదటి మాధవవర్మ వేంగిలో నుండి పాలించుచుండెను. దక్షిణపశ్చిమమున భీమనది కదంబులరాజ్యమునుండి వాకాటకులరాజ్యమును వేఱుచేసెను. ఆకదంబులకు శాంతివర్మ రాజు. అతఁడు సకలకర్ణాటరాజ్యమున కధిపతిగా నుండెను. పలాశికాపుర మతనిరాజధానులలో నొకటి. పశ్చిమమున త్రైకూటు లపరాంతము నాక్రమించిరి. ఈరీతిగా వాకాటకులు మధ్యభాగము నంతను నేలిరి. ఈవంశముచేతనే గుప్తరాజ్యముయొక్క నాగరకత, సంస్కృతభాషావిజ్ఞానము డక్కనులోఁ బూర్ణముగా వ్యాపించెను. క్రీస్తువెనుక నాలుగయిదుశతాబ్దములయందు, వీరు సర్వాతిశాయి యగునౌన్నత్యము నొంది యుండిరి. డక్కనుచరిత్రములో నైదవశతాబ్దము వాకాటకులశతాబ్ద మని చెప్పవచ్చును. ఈవంశపుశాసనములలో నున్నయక్షరములు మిక్కిలి విచిత్రముగా నున్నవి. ప్రత్యక్షరమునకుఁ దలకట్టు పెట్టవలెనుండును.

అజంతశాసనముచొప్పున ద్వితీయప్రవరసేనునికుమారుఁ డజ్ఞాతనాముఁ డెన్మిదిసంవత్సరములు ప్రాయము గలవాఁడై యున్నపుడు సింహాసనము నెక్కియుండవచ్చును. కాని యీరాజపుత్రుఁడు నరేంద్రసేనుఁడను తనతమ్మునిచే రాజ్యసింహాసనభ్రంశము నొందింపఁబడెను. ఈనరేంద్రసేనుఁడు స్వకుటుంబమువారిసంపద నంతయును దానే హరించె నని బాలఘాట్ శాసనములలోఁ జెప్పఁబడియున్నది. ఇతఁడు కుంతలేశ్వరునికొమార్తె యయిన అజ్జితభట్టారికను, A. D. 445 లోఁ బెండ్లియాడెను. ద్వితీయరుద్రసేనుఁడు ద్వితీయచంద్రగుప్తునికొమార్తను A. D. 395 లో వివాహము చేసికొనియె నని మే మొప్పుకొంటిమి. నరేంద్రసేనునాజ్ఞలను కోసలమేకలమాళవదేశాధీశ్వరులు మన్నించి రనియు నితఁడు స్వభుజపరాక్రమ నమితాశేష శత్రుమండలుం డని బాలఘాట్ శాసనములు చెప్పుచున్నవి. A. D. 467 సం॥ తరువాత నీతఁడు మాళవరాజును జయించెను. ఈ

కాలమునకు ముందు నరేంద్రసేనుఁడు మాళవరాజును స్వాజ్ఞానువర్తిఁగాఁ జేసి కొనియె నన్నవిషయ మసాధ్య మని తోఁచుచున్నది. నిజముగా A. D. 455 మొదలుకొని 467 వఱకు నుజ్జయినికి రాజుగా నున్నవాఁడు స్కంధగుప్తవిక్ర మాదిత్యుఁడు. (Mr. Panna Lal in "The dates of Skantha Gupta and his successors–Hindustani Review, January, 1918) స్కంధగుప్తుని రాజ్యపరిపాలనకాలము A. D. 467 తో నంత మయ్యె నని పన్నాలాల్ వాదించుచున్నాఁడు.

నరేంద్రసేనుని కుమారుఁ డగు ద్వితీయపృథ్వీషేణుని రాజ్యపరిపాలనకా లమందు, బాలఘాట్‌శాసనములు వ్రాయఁబడినవి. ద్వితీయ పృథ్వీషేణునికాల మందో వానికిఁ దరువాతనో దేవసేనుఁడు రాజ్యము చేసె నన్నసంగతి కనుఁ గొనుట మిక్కిలికష్టము. బహుశః అతఁడు రాజ్యము చేయుట, అయిదవశతా బ్దాంతమం దని దోఁచుచున్నది. దేవసేనునిమంత్రి యగుహస్తిభోజుఁ డజంతకుఁ బడమటవైపు పదునొకండుమైళ్లదూరమం దున్నగుల్వారా దగ్గఱ నున్న ఘటో త్కచగుహను ద్రవ్వించినవాఁడై యుండును.

దేవసేనుని కుమారుఁడగు హరిషేణుఁడు A. D. 500 మొదలుకొని 550 వఱకు రాజ్యముచేసి యుండవచ్చును. ఈరాజు సకలదిశలందు దండయా త్రలఁ జేసి యుండవచ్చును. ఏలయన, అజంతశాసనము కుంతల, అవంతి, కళింగ, కోసల, త్రికూట, లాట, ఆంధ్రదేశములను జెప్పుచున్నది. ఈకార్యము లన్నియుఁ బ్రాయికముగా A. D. 500—515 మధ్యను జరిగియుండవచ్చును. పలాశికాన గరము నేలుచున్న శ్రీవిష్ణువర్మ రవివర్మను 500 సం॥ లో వధించెను. కుంతలదేశా ధీశ్వరునితో జరిగిన యుద్ధమందు హరివర్మకూడ సహాయమునుజేసి యుండును. ఆఱవశతాబ్దమం దున్న త్రైకూటులను గుఱించి లేఖ్యప్రమాణ మెద్దియు లభిం పలేదు. కావున హరిషేణుఁ డీశతాబ్దారంభమందు వాని నన్నింటిని నశింపఁజేసి యుండవచ్చును. ఆఱవశతాబ్దప్రారంభమందే కళింగదేశపురాజైన యింద్రుఁ డను వాఁడు విష్ణుకుండినవంశస్థుఁడైన యింద్రునితోఁ బోరాడెను. హరిషేణుఁడు కళిం గాంధ్రదేశాధీశ్వరులకార్యములయందు మధ్యవర్తిగా నుండెను. భానుగుప్తుఁడు కోసలరాజైన శరభుఁ డనువానిచే నొకయుద్ధమందు సహాయము చేయఁబడె నని 510—11 లోఁబుట్టిన ఇరాన్‌శాసనము చెప్పుచున్నది.

ఆఱవశతాబ్దమధ్యమందు కలచురీవంశస్థులు వచ్చి నాసిక్, ఉజ్జయిని మధ్య నున్నరాజ్యమును వశపఱుచుకొని వాకాటకులను బాఱఁద్రోలిరి.

The Vakataka Dynasty of Barar in the 4th & 5th centuries by A. C. Vincent Smith.

అనేకశతాబ్దములనుండి వాకాటకవంశము పేరు, ఉనికి, కూడ బొత్తిగా మఱవఁబడినది. కాని మధ్యపరగణాలలో (Central Provinces) దొరికిన తామ్రశాసనములను 1836 సం॥రములోఁ బ్రకటించుటవలనఁ బ్రాచీనహిందూదేశచరిత్రనుఁ గృషిచేయువారి కీవంశవృత్తాంతము కొంత తెలియవచ్చినది. అది మొదలుకొని యప్పుడప్పు డనేకస్థలములయందుఁ గనిపెట్టఁబడిన శిలాశాసనములవలనను దామ్రశాసనములవలనను నీవంశమును గుఱించి మఱికొంత వృత్తాంతము ముపలబ్ధమైనది. కాని యితరరాజులవలె నీవాకాటకవంశమువారికిఁ జెల్లుబడిలో నున్న నాణెము లెవ్వియు నున్నట్లు కానరాదు. ఈవాకాటకశబ్దమునకర్థ మేమియో మనకుఁ దెలియదు. వీరు స్వదేశీయులో విదేశీయులో యీసంగతి కూడ నిర్ణయింపఁజాలము. ఈవంశ మేదేశమునందుఁ బుట్టినదో దానిని గూడ మనము నిశ్చయముగాఁ జెప్పఁజాలము. విదిశారాజ్య మేలిన రాజవంశముల వారినిఁ జెప్పు కొన్ని పురాణములయం దస్పష్టముగా సూచన చేయుటయే తప్ప సంస్కృతవాఙ్మయమం దెచ్చటను జెప్పఁబడి యుండలేదు. పార్జిటర్ పండితుఁడు పరిశీలనచేసి యేర్చి కూర్చిన పుస్తకమునుండి కొన్నిశ్లోకముల ననువదించియున్నాఁడు. వాని నీదిగువను వ్రాయుచున్నాఁడను.

"ఏరు విదిశా భవిష్యద్రాజులు. భోగి యనువాఁడు నాగరాజైన శేషుని కుమారుఁడు. ఇతఁడు శత్రుపురవిజేత. నాగవంశోద్ధారకుఁడు. ఇతనికిఁ దరువాత సాధుచంద్రుఁడు, చంద్రాంశుఁడు, వీనియనంతరము దానధర్ముఁడు, వంగారుఁడు నాలవవాఁడు. పిదప భూతినందుఁడు. ఇతఁడు విదిశారాజ్యము నేలును. శుంగవంశ మంతమైన తరువాత శిశునంది యనువాఁడు రాజ్యముచేయును. వానితమ్ముఁడు నందియశుఁడు. వానివంశమందు ముగ్గురు రాజు లగుదురు. వాని దౌహిత్రుఁడు శిశుకుఁ డనువాఁడు పురికకు రాజగును. వింధ్యశక్తికుమారుఁ డైన ప్రవీరుఁడు వాంచనకపురమం దఱువదేండ్లు రాజ్యముచేయును. బహుదక్షిణలతో వాజపేయము నొనర్చును. వానినలుగురుపుత్రులు రాజులగుదురు."

పైశ్లోకములలోఁ జెప్పఁబడిన దేశము మధ్యహిందూదేశము. (Central India) విదిశ యనునది గ్వాలియర్ ఎస్టేటులోఁ బ్రవహించుచున్న బెట్వానదీతీరమందున్న భిల్సా (Bhilsa). అసాధారణనామ మగువింధ్యశక్తి యను పదము వాకాటకవంశవృక్షమందు ప్రధానమయినయది. "ప్రవీర" యనుపదము

ప్రవరసేనునికి నామాంతరము. ఇతఁడు వాకాటకవంశపురాజులలో మొదటి మహారాజు. చామక్ శాసనమునుబట్టి చూడఁగా నితఁడు వాజపేయమును నాలుగశ్వమేధములను మఱికొన్ని క్రతువులను జేసినట్లు కానవచ్చుచున్నయది. వాజపేయముఁ జేసె నని పురాణములయందుఁ జెప్పఁబడిన ప్రవీరుఁ డనువానికే ప్రవరుఁడని నామాంతర మున్నట్లు తోఁచుచున్నది. పైన వ్రాయఁబడిన పురాణ శ్లోకములలోఁ జెప్పఁబడిన నాగవంశపురాజులతో వాకాటకులను శాసనములు కలుపుచున్నవి. చరిత్రమును దెలియఁజేయు లేఖప్రమాణ మెద్దియు లేకపోయినను ఖండఖండములుగా నున్న యీవాకాటకకుల చరిత్ర మాధిక్యము లేనియదిగాను దెలిసికొనుట కాదరము గలుగఁజేయునదిగా నుండలేదు. చిరకాలము క్రిందట Buhler పండితుఁడు దృఢమయిన యాథార్థ్యముతో సంక్షేపముగాఁ జెప్పిన వారికాలనిర్ణయ మసుభ మైనప్రతిజ్ఞచే దుర్జ్ఞేయ మైనది. దానిని స్వీకరించినయెడల వాకాటకులకును గుప్తవంశస్థులకును గలపరస్పరసంబంధము మాటుపడును. అదిచారిత్రవిషయక మైన హైందవవిజ్ఞానము నాకులముగాఁ జేసెను. కొలఁదికాలముక్రిందట సమర్థుఁడైన విద్వాంసునిచేఁగనుఁగొనఁబడిన విషయము బుహిలర్ పండితుని యభిప్రాయము దృఢమయిన దనియును నతఁడుచేసినకాలనిర్ణయము సత్యమనియు నిర్వివాదముగా స్థాపించినది. ఈవిధముగా వాకాటకులు చక్రవర్తులయిన గుప్తరాజులతోడ సంబంధమును గలవారుగాఁ జేయఁబడిరి. ప్రాచీనగుప్తరాజులకాలము నాఁటి శిల్పము ప్రతిమానిర్మాణచాతుర్యమును వెల్లడించుచున్నది. ఇట్లు నూతనాంశములను గనుఁగొనుటవలనఁ దేలినఫలితములు వాకాటకచరిత్రమున కున్నసాక్ష్యమునంతను విమర్శించుటకును దీనికాలమును నిర్ణయించుటకును సమర్థముగాఁ జేయుచున్నవి.

చామక్, సివానీ, దూధియా శాసనములవలనఁ దేలిన వాకాటకవంశ వృత్తాంతము.

|

మొదటిమహారాజ ప్రవరసేనుఁడు.

|

గౌతమీపుత్రుఁడు- ఇతఁడు భవనాగమహారాజ పుత్రికను బెండ్లియాడెను.

|

మొదటిమహారాజరుద్రసేనుఁడు.

|

మహారాజపృథ్వీషేణుఁడు.

|

రెండవమహారాజరుద్రసేనుఁడు. ఇతఁడు మహారాజాధిరాజదేవగుప్తుని
పుత్రిక యగు ప్రభావతీగుప్తను పెండ్లియాడెను.

|

ద్వితీయమహారాజప్రవరసేనుఁడు.
అజంతశాసనము. నెం. 622 వింధ్యశక్తి.

|

మొదటిప్రవరసేనుఁడు.

|

మొదటిరుద్రసేనుఁడు.

|

రెండవరుద్రసేనుఁడు.

|

పృథ్వీషేణుఁడు. (ఇతఁడు కుంతలరాజును జయించెను.)

|

రెండవప్రవరసేనుఁడు.

|

అనామధేయపుత్రుఁడు. ఎనిమిదవయేఁట రాజయ్యెను.

|

దేవసేనుఁడు.

|

హరిషేణుఁడు.
(ఇతఁడు కుంతలావంతికళింగకోసలత్రికూటలాటాంధ్రదేశములను జయించెను.)
పాలక్కండితుని తామ్రశాసనము.

రెండవరుద్రసేనుఁడు—ఇతఁడు మహారాజాధిరాజ ద్వితీయచంద్రగుప్తుని
కుమారికయగు శ్రీప్రభావతిని వివాహమాడెను.

|

యువరాజశ్రీదివాకరసేనుఁడు.

పైనివ్రాయఁబడిన మూఁడువంశవృక్షములవలన నుపలబ్ధమైన వృత్తాంతేషుమం దుఁ గొన్నివిషయములు సంవదించుచున్నవి. మఱికొన్ని సంవదింపలేదు.

వీనిలో మొదటివాఁడైన వింధ్యశక్తి మహాపరాక్రమశాలి యనియు, వాకాటకవంశమునకు శిరోభూషణమువంటివాఁ డనియు శరాతివ్రాతవిద్రావకుం డనియు నజంతశాసనము వర్ణించుచున్నది. ఇతఁ డింత గొప్పవాఁ డని కీర్తిఁ బడసినను మహారాజబిరుదాంకితుఁడు కాకపోవుటచే రాజ్యపాలకుఁడై యుండలే దని మన మూహించు కొనవలయును. పురాణములయందుఁ జెప్పఁబడినవాఁ డేయితఁడు. ఇతఁ డేదేశమందు నివసించునో తనవంశైశ్వర్యము నెచట సంపాదించెనో దెలిసికొనఁజాలము.

ఇతనికుమారుఁడైన ప్రథమప్రవరసేనుఁ డీవంశమందు మహారాజపదభాక్కులలోనను మొదటివాఁడు. ఇతఁ డేలినరాజ్య మెద్దియో యెచ్చట నుండెనో యది యెంతమట్టుకు వ్యాపించి యుండెనో నిశ్చయించుటకుఁదగిన యాధారములెవ్వియు లేవు. ఇతఁడు సమ్రాట్టని కూడ బిరుదువహించెను. అసాధారణపరాక్రమశాలియై సకలరాజచక్రమును జయించినవాఁడుగాని చేయఁజాలని నాలుగశ్వమేధములను మఱికొన్ని క్రతువులను జేసె నని ప్రసిద్ధికెక్కెను. వీరుఁ డను నామాంతరముచే నితఁడు పురాణములలోఁ బేర్కొనఁబడెను. తగిన యాధారములు లేకపోవుటచే నితనిచరిత్రముఁ బూర్ణముగాఁ దెలిసికొనుట కవకాశము లేదు.

ఇతనికుమారుఁ డైనగోమతీపుత్త్రుఁడు భారశివులకు మహారాజయిన భవనాగునికొమార్తను బెండ్లియాడెను. బుహిలర్ పండితుఁడు భారశివులస్థానము వాకాటకదేశమున కుత్తరముగా భాగీరథీతీరమం దున్న దని యాశాసనముల భావ కర్థ మని తెలిపెను. నాకుఁ దెలిసినంతమట్టుకు భారశివులు మఱి యెచ్చటను జెప్పఁబడి యుండలేదు. వారికి భవనాగుఁ డని యొకమహారాజున్నట్లు కానరాదు. పేరునుబట్టి చూడఁగా సముద్రగుప్తుఁడు జయించిన నాగజాతిలోనివాఁడని యర్థ మిచ్చుచున్నది. సముద్రగుప్తుని కాలమందు నాగరాజుల రాజధాని పద్మావతి దగ్గఱనో గ్వాలియర్ రాజ్యమం దున్న నార్వార్ దగ్గఱనో యుండవచ్చును. భవనాగుఁ డాదేశమం దెచ్చటనో రాజ్యముచేసి యుండ వచ్చును. భారశివులు భార్ రాజపుత్త్రులై యుందు రని బుహిలర్ పండితుఁడు చేసిన యూహ మంచిదికాదు. అయోధ్య, బందెల్ ఖండు మొదలగు స్థలములలో నొకప్పుడు బలవంతులైనజాతివారు భర్ జాతివారు గాని భార్ జాతివారు కారు. ఇప్పటి భర్ జాతివారు హిందూజాతిలో హీనజాతివారై యున్నారు. వీరు తమపూర్వపు గొప్పతనమును దఱచుగాఁ జెప్పుకొనుచుందురు. వారయోధ్యలోనున్న బాయి

రాజపుత్రజాతివారితో సంబంధించినవారు. వారాదిమజాతివారై యున్నట్లూహింపఁబడుచున్నారు. బుందేల్‌ఖండులో నున్నవారు కొండవాండ్రతోఁ గలిసియున్నారు. వారెన్నఁడును క్షత్రియజాతివారుగాఁ బరిగణింపఁబడలేదని నే నెఱుంగుదును. భారశివు లెవ్వరో వారిరాజైన భవనాగుఁ డెవ్వఁడో నే నేమియు నిశ్చయముగాఁ జెప్పఁజాలను.

భవనాగుని కొమార్తను వివాహము చేసికొన్న గోమతీపుత్రుఁడు తండ్రికంటె ముందు కాలధర్మము నొందియుండవచ్చును. అజంతవంశవృక్షములో నతఁడు విడువఁబడెను. పూర్వోక్తమైన పట్టికల ప్రకారము వాకాటకులలో రెండవ మహారాజు మొదటి రుద్రసేనుఁడు. అతఁడు గౌతమీపుత్రుని కుమారుఁ డని శాసనములవలనఁ దెలియవచ్చుచున్నది. భైరవమహాపుఁ డయినశివుని నుపాసించువాఁ డని తప్ప మొదటిరుద్రసేనుని గుఱించి మనకు మఱేమియుఁ దెలియదు. కుమారుఁ డగుగౌతమీపుత్రుఁడు స్వర్గతుఁ డైనతరువాతఁ గూడ మొదటి ప్రవరసేనుఁడు చిరకాలము రాజ్యముచేసె నని మన మూహించుకొనవలసియున్నది.

వాకాటకవంశమువారిలో మూఁడవమహారాజు రుద్రసేనునికుమారుఁడగు పృథ్వీషేణుఁడు కూడ శివోపాసకుఁడే. ఇతని ధనము రాజ్యపాలనసాధనములు నూఱుసంవత్సరములు చాల వృద్ధినొందె ననియుఁ, బుత్రులుఁ బౌత్రులుఁ జాలమంది యుండి రనియు శాసనములు చెప్పుచున్నవి. అనఁగా నితఁడు చిరకాలము రాజ్యముచేసె ననియుఁ గొమాళ్ళు మనుమలుఁ బెద్దవాండ్రగుట నితఁడు చూచె ననియు నాశాసనములకు నిజమైన యర్థ మని బుహీలర్ మహాశయుఁడు చెప్పుచున్నాఁడు. నూఱుసంవత్సరము లనఁగా సరిగా నూఱుసంవత్సరము లని గ్రహింప నవసరము లేదు. అతనిరాజ్యపరిపాలనము నలువదిసంవత్సరములో లేక యఱువదిసంవత్సరములో సాగె నని తలంపవచ్చును. డక్కనులో నున్న కుంతలదేశాధీశ్వరు నితఁడు జయించె నని యజంతశాసనము చెప్పుచున్నది.

అతనికుమారుఁ డగుద్వితీయరుద్రసేనుఁడు ద్వితీయచంద్రగుప్తుఁ డను నామాంతరము గల మహారాజాధిరాజ శ్రీదేవగుప్తుని పుత్రిక యగు శ్రీప్రభావతి యను కన్యకను బెండ్లియాడెను. వాకాటకశాసనములలో దేవగుప్తుని కీయఁబడిన "మహారాజాధిరాజ" యను బిరుదము వాకాటకరాజులకంటెఁ గూడ నీతఁడు మిక్కిలి గొప్పవాఁడై యుండె నని రుజువుచేయుచున్నది యని బుహీలర్ పండితుఁడు చెప్పినది మిక్కిలి యుక్తముగా నున్నది. దేవగుప్తుఁడు మగధరాజ్యము నేలిన గుప్త

రాజులలో నొకఁ డనుటకు సంశయము లే దని (Dr. Fleet) డాక్టరు ఫ్లీట్ చెప్పి యున్నాఁడు. అనేకము లయిన వాకాటకశాసనములు భిన్నభిన్న స్థలములలో భిన్నభిన్నకాలములయందు వాడుకలో లేని ప్రాచీనలిపిలో వ్రాయఁబడి యున్న వని పైనుదాహరింపఁబడిన పండితుఁడు చెప్పుచున్నాఁడు. ఈవిషయమై యిచ్చట ననవసరమైన వివాదము పెట్టుకొనుట వలనఁ బ్రయోజనము లేదు. ఏలయనఁగా పాఠక్పండితుఁ డీవిషయమై తాను నూతనముగాఁ గనిపెట్టిన విషయమును బ్రకటించుట దీనిని నిశ్చయపఱుచుచున్నది. రెండవరుద్రసేనునిభార్య మహారాజాధిరాజ ద్వితీయచంద్రగుప్తుని కొమరిత యని యు, నతనిసహవాసి కుబేరనాగుఁ డని యుఁ జెప్పుశాసనమును పాఠక్పండితుఁడు కొంతమట్టుకుఁ బ్రకటించియుండుటచే నితరశాసనములలోఁ జెప్పఁబడిన దేవగుప్తుఁ డుత్తరహిందూస్థానము నేలిన చక్రవర్తి యైనవాఁడు నాల్గవశతాబ్దము కడపటిభాగమందు మాళవసౌరాష్ట్రదేశములను జయించినవాఁడు నగు నామాంతరముతోఁ గూడిన ద్వితీయ చంద్రగుప్తుఁడే గాని వేఱయిన వాఁడు కాఁ డని యొప్పుకొనవలసి యున్నది. చంద్రగుప్తుఁడు తన కూఁతును వాకాటకరాజున కిచ్చి వారితోఁ దనకు సంబంధమును గలుగఁజేసికొనుట మిక్కిలి వివేకముతోఁ గూడినపని. ఇతని జైత్రయాత్ర క్రీ. వె. 395 ప్రాంతమునఁ బూర్తియయిన దని యూహించినయెడల వివాహము కూడ నప్పుడే జరిగి యుండును గాని దానికంటెను దూరముగా జరిగి యుండ నేరదు. చంద్రగుప్తుని మిత్రుఁడైన కుబేరనాగునికి రుద్రసేనునియత్తగారికి, రుద్రసేనుని తండ్రికివలెనే నాగులపే రుండుట గుర్తింపఁదగినది. ప్రాచీననాగకుటుంబములయధికారము నుపయోగపఱచుకొనుట తనకు లాభకర మని చక్రవర్తి తెలిసికొనియెను.

* ప్రసిద్ధికెక్కిన వివాహసంబంధము చేసిన రెండవరుద్రసేనుని యజాతవంశవృక్ష మేల విడిచెనో నే నుపపత్తిఁ జెప్పలేను. కాని రుద్రసేనుని రాజ్యపరిపాలనకాల మల్ప మని బుహెలర్ పండితుఁడు చెప్పినమాటను నే నంగీకరించెదను. ఈ ద్వితీయరుద్రసేనుఁడు స్వతంత్రరా జనిపించుకొన నట్టితని మామగారి గొప్పతన మతనిని గప్పివేసెను. రుద్రసేనుఁడు వానిగుప్తాధిపతివలెనే వైష్ణవమతావలంబి యయ్యెను. వానికుమారుఁ డగు ద్వితీయరుద్రసేనుఁడు శైవుఁడు. అతఁ డిరువదిమూఁడుసంవత్సరములు రాజ్యముచేసె నని శాసనములు చెప్పుచున్నవి.

వానిరాజధాని యయినప్రవరపుర మతనిపేరునఁ గాని యతనితాతపేరునఁ గాని నిర్మింపఁబడి యుండవచ్చును. ఆపట్టణము పూర్వ మెచ్చట నుండెనో నిశ్చయించి చెప్పుట కేమియు నాధారము లేదు.

ద్వితీయప్రవరసేనునికిఁ దరువాత వచ్చినరాజులవంశము 622 నంబరు గల యజంతశాసనములో సవిస్తరముగ వర్ణింపఁబడియెను. ప్రవరసేనునికిఁ దరువాత ప్రణష్టనామధేయుఁడైన యెవ్వఁడో యొకరాజు సింహాసనమునకు వచ్చెనో లేక యజంతగుహాశాసనములవలనఁ దెలియఁబడిన దేవసేనుఁడే రాజయ్యెనో నిశ్చయించుటకు శక్యముకాదు.

ఈసందర్భమున కుపయోగించు పురాణవచనములఁ గొన్నింటిని Buhler పండితుఁ డిట్లను వాదచేసెను.

8. పృథ్వీషేణునికుమారుఁడు కుంతలేశ్వరుని జయించి ధర్మోత్తరముగా భూమి నేలెను.
9. అతనికుమారుఁ డగుప్రవరసేనుఁ డత్యున్నతపదవి నొందెను.
10. అతనిపుత్త్రుఁ డెనిమిదవసంవత్సరమం దభిషిక్తుఁడై న్యాయముగాఁ బ్రజలఁ బాలించెను.
11. ఆతనిపుత్త్రుఁ డగుదేవసేనుఁ డింద్రభోగము ననుభవించెను.
12. ఆతనిమంత్రిపేరు హస్తిభోజుఁడు.

పూర్వోక్తము లయినశ్లోకశకలములు ద్వితీయప్రవరసేనుని కొక కొడుకుండె ననియు, వానిపేరు నష్టమైన దనియు, వాఁ డెనిమిదేండ్లప్రాయము గల వాఁడై యుండఁగా సింహాసన మెక్కె ననియు, వానికి దేవసేనుఁ డను నొకకుమారుఁడు పుట్టె ననియుఁ జెప్పుచున్నవి. ఇది బుహిలర్ చెప్పిన యర్థము. కీల్‌హారన్ (Kielhorn) పండితుఁడు నష్టనాముని జెప్పక వాఁడే దేవసేనుఁ డని సమర్థించెను. ఆవాక్యమున కర్థ మిదియే యని నిశ్చయించుట దుర్ఘటము. అజంత గుహాకుఁ బడమరగా నున్న గుల్సొరా (Gulsora) దగ్గఱ నున్న ఘటోత్కచ గుహ దేవసేనుని మంత్రియైన హస్తిభోజుఁ డనువానిచేతనో లేక వానికుటుంబములోని వానిచేతనో యధిష్ఠితమై యుండెను. అజంత దగ్గఱనున్న 17 నంబరుగల గుహలో దొరకిన యొకపాడుశాసనము హరిషేణునిపేరు క్రొత్తగా వెల్లడించినది. పాఠక్పండితుఁడు సంగ్రహించినతామ్రశాసనము రెండవరుద్రసేనునికిఁ, బ్రభావతికిఁ బుట్టిన దివాకరసేనుఁ డనువాఁడు పట్టాభిషిక్తుఁ డయ్యె నని చెప్పుచున్నది. వాఁడు ప్రవరసేననామముతో రాజ్యమేలెను. కాని ప్రాయశః వాఁడుబాల్యమందే మృతి నొందఁగా వానితమ్ముఁడు రాజయ్యెను. అపూర్ణము నతృప్తికరము నైనగ్రంథప్రమాణమువలన నీదిగువ వ్రాసినమహారాజుల పట్టిక లభ్యమగుచున్నది.

వాకాటకమహారాజులు.

1. మొదటిప్రవరసేనుఁడు—వింధ్యశక్తిపుత్త్రుఁడు క్రీ. వె. 300.
2. మొదటిరుద్రసేనుఁడు- వింధ్యశక్తిపౌత్త్రుఁడు, క్రీ. వె. 330
3. పృథ్వీషేణుఁడు—రుద్రసేనునికొడుకు క్రీ. వె. 340 చిరకాలము రాజ్యమేలెను.
4. రెండవరుద్రసేనుఁడు—పృథ్వీషేణుని కొడుకు- రెండవచంద్రగుప్తునికూఁతును పెండ్లియాడెను. క్రీ. వె. 390.
5. రెండవప్రవరసేనుఁడు—రెండవరుద్రసేనుని కొడుకు- ఇరువదిమూఁడు సంవత్సరములు రాజ్యమేలెను. క్రీ. వె. 395.
6. రెండవప్రవరసేనుని కొడుకు—అజ్ఞాతనాముఁడు ఎనిమిదవయేఁట రాజ్యమునకు వచ్చెను. క్రీ. వె. 420.
7. దేవసేనుఁడు—అజ్ఞాతనామధేయుని కొడుకు- క్రీ. వె. 445.
8. హరిషేణుఁడు—దేవసేనునికొడుకు- క్రీ. వె. 465—500.

ఇట్లెనమండ్రురాజుల పరిపాలనకాలము దాదాపుగా 200 సంవత్సరములు.

బుహిలర్ చెప్పినదానితో నీకాలనిర్ణయము సరిపోవుచున్నది. ప్రతిరాజు రాజ్యముచేసిన కాల మింత యని నిర్ధారణ చేయుట దుశ్శకమైనను పృథ్వీషేణుఁడు దఱికంటె ద్రాఘిష్ఠముగా రాజ్యము చేసె ననియు ద్వితీయప్రవరసేనుఁడు సుమారు 23 సం॥లు రాజ్యము చేసె నని యు, హరిషేణుఁడు విస్తారముగా దేశములను జయించె ననియు నిందువలన స్థాపింపఁబడినది. మాళవదేశము జయింపఁబడిన కాలమందే రెండవచంద్రగుప్తవిక్రమాదిత్యుఁడు రెండవరుద్రసేనునికిఁ దన కొమార్తనిచ్చి వివాహము చేసెనన్న యూహ పై పట్టికలోఁ జెప్పఁబడిన తేదులు నొకరీతిగా సరిపోవుచున్నవి. పైనఁ జెప్పఁబడిన యెనమండ్రు వాకాటకమహారాజుల రాజ్యపరిపాలనకాలము 300 - 500 లలో నిమిడియున్న దని మనము నమ్మవచ్చును. హరిషేణుని తరువాత రాజ్యము చేసిన వా రెవ్వ రైన నున్న యెడల వారెవరో మన మెఱుఁగము. కాని యాఱవశతాబ్దములో, చాళుక్యరాజవంశస్థాపనము వఱకు నీవాకాటకవంశ మనువర్తించి యుండును. ఈవాకాటకవంశమునకు జన్మభూమి యెద్దియో మొదటిప్రవరసేనుని కధికార మెట్లు లభించెనో యావిషయమును నిశ్చయించుట కిపుడు మనకున్న యాధారములు చాలవు. సౌరాష్ట్రదేశము నేలిన శకచ్ఛత్రపుల (Saka Satraps) పట్టికలోను వాకాటకుల

నామావళిలోను గుమారుఁడయిన ప్రవరసేనునిపేరితో రుద్రసేనమహారాజుపేరు
కానవచ్చుట యాశ్చర్యము కాదని Professor Collins చెప్పుచున్నాఁడు.
వాకాటకమహారాజైనరుద్రసేనుఁడు వానికుమారుఁడు పృథ్వీషేణుఁడు A. D.
199-222 వఱకు రాజ్యము చేసిన యాపేళ్లుగల ఛత్రపులతో నొకవిధముగా
సంబంధించి యుండవచ్చును. కాని యిట్లనుమేయించుట సంధిగ్ధమై యున్నది.

వాకాటకవంశములలోఁ జెప్పఁబడిన వింధ్యశక్తి, ప్రవరసేనుఁడు పురాణ
ములలోఁ జెప్పఁబడిన వింధ్యశక్తి ప్రవరసేనుఁడు నొక్కఁడే యయినయెడల నీవం
శముయొక్క పుట్టుక యిప్పుడు మధ్యహిందూస్థాన (Central India) మని
వ్యవహరింపఁబడు దేశభాగములో నెచ్చటనో యై యుండవచ్చును. అలహాబా
దుకు దక్షిణపశ్చిమముగా నున్న యజయఘరసంస్థాన మని యిపుడు వ్యవహ
రింపఁబడు బుండేల్ ఖండు రాజ్యము పృథ్వీషేణునితో సంబంధించె నని చెప్పఁగా
వచ్చును. తక్కినశాసనము లన్నియు దక్షిణదేశమునకుఁ గడుదూరముగా నున్న
స్థలములనుండి వచ్చినవి. చామక్కశాసనము రెండవ ప్రవరసేనుఁడు (395-420)
ఇలిచపూరుదగ్గఱ నున్నచామక్ (చర్మాంకము) తోఁ గలిసియున్న భోజకటకము
నేలె నని స్థాపించుచున్నది. ఆతాలూకా యిపుడు ఇలిచపూరు జిల్లాకు సమా
నమై యున్నయది. భోజుల దుర్గ మని యర్థ మిచ్చు భోజకటక మనుపేరశోకుని
శాసనములయందు, మహాభారతము, హరివంశము, దశకుమారచరిత్రము మొద
లగు సంస్కృతగ్రంథములయందుఁ జెప్పఁబడిన ప్రాచీనక్షత్రియజాతి యగుభోజులు
నివసించు కోటకుఁ బేరు. ఇలిచపూర్ సమీపమునందున్న ప్రసిద్ధమైన కోట గావల్
ఘరు కోట. ఇది నాలుగువేల యడుగు లెత్తుగా నున్న యొక కొండమీఁదను
గట్టఁబడి యున్నది. సాధారణముగా శత్రువు లెఱుఁగఁజాలని యొక మాయమా
ర్గము దానికిఁ గలదు. ఇప్పుడు పాడువడియున్న కట్టడములు 15 వ శతాబ్దము
కంటెఁ బ్రాచీన మైనవి కావు. అవి ప్రాచీనకాలముక్రిందట రాజ్యపాలకు లైన
వారి స్వాధీనమం దుండెను. గావల్ఘరుశబ్దమునకు, ఆదిమనివాసు లైన గవోలిస్
(Gaolis) అను జాతివారిచే నాక్రమింపఁబడిన దని యర్థ మని తోఁచుచున్నది.
ఆగావల్ఘరే భోజకటక మై యుండవచ్చు నని నేనూహించెదను. మొదటివాకా
టకమహారాజు ప్రాచీనభోజ దుర్గమును స్వాధీనపఱచుకొని క్రమముగా నుత్తరము
నకు దక్షిణమునకుఁ దనరాజ్యమును వ్యాపింపఁజేసి తనయధికారమును స్థాపించె
ననుట నమ్మఁదగి యున్నది. అయిదవ వాకాటకమహారాజు పరిపాలనకాల మైన

నాల్గవశతాబ్దమువఱకు భోజకటక మనుపేరనే మనము విని యుండలేదు. ఒక శతాబ్దముముం దున్న మొదటిమహారాజు గావల్ఖురులోఁ దనయధికారమును స్థాపించె ననియూహించుట సరిగా నుండలేదు.

A. D. 340-390 లో రాజ్యముచేసిన పృథ్వీషేణుఁడు కుంతలదేశాధీశ్వరుని జయించె ననియు, 465-500 లో రాజ్యము చేసిన యెనిమిదవమహారాజైన హరిషేణుఁడు కుంతలరాజునే గాక, అవంతికళింగకోసలత్రికూటలాటాంధ్రదేశాధిపతులను గూడ జయించె నని శాసనములు చెప్పుచున్నవి. దేశవాచకములైన యీపదములను వివరించుటకుఁ గొన్నిమాటలు చెప్పవలసియున్నది.

రైసుదొరగారు కుంతలదేశము దక్కనుకుఁ బడమటిభాగము మైసూరున కుత్తరభాగము, భీమ వేదవతీ నదులకు మధ్యనున్న దనియు, పడమటికొండలచేఁ జుట్టఁబడి యున్న దనియు మైసూరురాజ్యమం దున్న షిమోగ చిత్రదుర్గ జిల్లాలు, ఇపుడు చెన్నపురిరాజధానిలోఁ జేరిన బల్లారి, బొంబాయిప్రెసిడెన్సీలో జేరిన ధార్వార్, బీజపూర్, నైజాంరాష్ట్రమునకు సమీపము దున్న ప్రదేశములు పూర్వము కుంతలదేశ మని వ్యవహరింపఁబడె నని చెప్పెను. ఈపర్వతమువలన రాజ్యమునకుఁ ద్రికూట మని పేరు కలిగెను. ఆరాజ్యము నేలినవారు త్రైకూటకులు. వీరు కొన్నిశాసనములలోఁ జెప్పఁబడియున్నారు. A. D. 248-49 సంవత్సరములలో ముద్రితములైననాణెములు కూడ వీరిపేరుతో నున్నవి. ఈత్రైకూటకులకాలము A. D. 494. ఈవంశములో కొనరాజు వాకాటక రాజైన హరిషేణుని చే జయింపఁబడె నని యూహింపఁబడుచున్నది. త్రైకూటుల చరిత్రము వాకాటకులకాలమును స్థిరపఱుచుచున్నది. లాటదేశ మనఁగా దక్షిణగూర్జరదేశము. అది మాహీ తపతి నదులమధ్య నున్నది.

అజంతశాసనములలోఁ జెప్పఁబడిన హరిషేణుని జైత్రయాత్రలు సత్యములైనయెడల బొంబాయిసముద్రతీరము మొదలుకొని బంగాళాఖాతమువఱకు నిండియామొక్క మధ్యభాగము లోనుండి వ్యాపించిన వని చెప్పవచ్చును. హరిషేణునితరువాత రాజ్యమునకు వచ్చిన వాకాటకరాజులపేళ్లు మన మెఱుఁగము. మేమిదివఱకుఁ జెప్పిన ట్లీవాకాటకవంశ మల్పమో యధికమో యగురాజ్యముతో నాఱవశతాబ్దమందు చాళుక్యరాజ్యము స్థాపింపఁబడువఱకు ననువర్తించె నని మన మూహింపవచ్చును. వాకాటకవంశకాలముయొక్క ప్రధానమైన యాకారమును నిశ్చయించుట హిందూదేశచరిత్రకళకు మిక్కిలి యుపయోగకరమైనది.

1911 సం॥రము ప్రకటింపఁబడిన (A History of fine arts in India & Cylone) "హిందూదేశసింహళద్వీపచిత్రకళాచరిత్రము" అనుగ్రంథము కొన్ని కట్టడములకుఁ, బ్రతిమానిర్మాణములకుఁ జిత్రలేఖనమునకుఁ దాత్కాలికముగా నిర్ణయింపఁబడిన కాలమును పునర్విమర్శనములోనికిఁ దెచ్చుచున్నది.

వాకాటకపృథ్వీషేణమహారాజుయొక్క దీర్ఘరాజ్యపరిపాలనకాలము A. D. 340 మొదలుకొని 390 వఱకు నని నేను నిర్ణయించితిని. అట్లు కానిచో నంతకంటె సరిగా లెక్కించిన యెడల నాల్గవశతాబ్దముయొక్క యుత్తరార్ధ మని చెప్పవచ్చును. కావున గుప్తవంశపు చక్రవర్తి యగుసముద్రగుప్తునికి పృథ్వీషేణుఁడు సమకాలికుఁడు. ఆసముద్రగుప్తుఁడు A. D. 330 మొదలిడి 375 వఱకు రాజ్యమును బాలించెను. పృథ్వీషేణుని నాచ్నాశాసనము, సముద్రగుప్తుని ఇరాన్ శాసనము A. D. 401 లో రెండవచంద్రగుప్తుని యుదయగిరిశాసనము నొక్కలిపిలోఁ జెక్కఁబడినయవి. నాచ్నాశాసన మాకాలమందు రాజ్యముచేసిన వారి ప్రాచీనమందిరముల గోడలయొక్క రాతిపలకలపైఁ జెక్కఁబడినది. అప్పటివారి రాజధానికి కుతార మని పేరు. అది పృథ్వీషేణుని ప్రధానోద్యోగి యొక్క నివాసస్థానము. శాసనపురాయి యొకదేవాలయభిత్తిలోఁ గట్టఁబడియున్నది. దీనిని వ్యాఘ్రదేవుఁడు నిర్మించెను. ఇది యాకాలమందుఁ బ్రసిద్ధికెక్కిన యొక చిన్న పార్వత్యాలయము- అని కన్నింగుహామ్ వర్ణించెను. ఇది నాల్గవశతాబ్దమందుఁ గాని పంచమశతాబ్దప్రారంభమందుఁ గాని వర్తించిన ప్రాచీనగుప్తరాజులనాఁటినిర్మాణకౌశలమును దెలుపుచున్నది.

కన్నింగుహాము-ఈయాలయము నిట్లు వర్ణించియున్నాఁడు. "నేను జూచిన దేవాలయములలో నిది మిక్కిలి నేత్రాకర్షకముగా నున్నది. ఒక పెద్ద బండరాయిదే యాలయాకారముగాఁదొలువఁబడినది. గోడలమీఁదను ద్వారమందునుఁ జెక్కఁబడిన బొమ్మలు గుప్తరాజులనాఁటి శిల్పనిర్మాణచాతురిని దెలుపుచున్నవి. ద్వారమందు-తాఁబేలు మీఁద నెక్కిన మొసలిబొమ్మ గల గంగాయమునానదుల బొమ్మ లున్నవి. సంచి, ఇరాన్, టిమోగా మొదలగు స్థలములయం దున్న గుప్తరాజదేవాలయములకు వలె దీనికిని పైకప్పు సమముగా నున్నది".

పై విషయములను బాగుగా విమర్శింపఁగాఁ దేలినఫలిత మిది.

ఎనమండ్రు మహారాజులతోఁ గూడిన వాకాటకవంశము A. D. 300-500 రెండుశతాబ్దములుండెను. వాకాటకశబ్దముయొక్క యర్థమును,వ్యుత్పత్తియుఁ దెలి

యదు. వకాటశబ్దమునుండి వాకాటక యనుతద్ధితరూపము పుట్టిన దని యూహింపవలెను. ఆరాజులజాతియుఁ, బుట్టుకయుఁ గూడ మనకుఁ దెలియదు. ఉజ్జయినీ సౌరాష్ట్రములతో సంబంధించిన విదేశీయులై యుందురు. ఈవంశములో మొదటి మహారాజైనప్రథమప్రవరసేనుఁ డనేకాశ్వమేధయాగముల నొనర్చె నని యు నజుట్టుప్రక్కలనున్నరాజులపై సర్వాధికారము గల వాఁడై యుండె ననియు వాడుక కలదు. అతనిరాజధాని యెచ్చట నుండెనో యట్టియధికార మతని కెట్లు కలిగెనో, మనకుఁ దెలియదు. వానితరువాత వానిమనుమఁడు రాజై చిరకాలము రాజ్యము చేసెను. ఈవంశమందు నాల్గవ మహారాజైన పృథ్వీషేణుని గుఱించిన వృత్తాంత మలహాబాదునకు దక్షిణపశ్చిమముగా నున్న అజయఘర సంస్థానమం దుపలబ్ధమైనది. డక్కనులో దక్షిణపువైపున నున్న కుంతలదేశమును బృథ్వీషేణుఁడు జయించెనని యు నితఁడు విస్తీర్ణమైన రాజ్యము నేలె ననియుఁ జెప్పఁబడినది. వాని కుమారుఁడైనరెండవరుద్రషేణుఁడు A. D. 490—5 లో రాజ్యముచేసిన రెండవ చంద్రగుప్తవిక్రమాదిత్యుని పుత్రికను వివాహము చేసికొనియెను. రుద్రషేణుని కుమారుఁడైన రెండవప్రవరసేనుఁడు ఇలిచపూరనఁబడు తూర్పుబేరారునకు నిప్పటి మధ్యపరగణాలయొక్క పడమటిజిల్లాలలో జాలభాగమునకు రాజై యుండెను. ఇతఁ డిరువదిమూఁడుసంవత్సరములు రాజ్యమేలెను. నష్టనాముఁడైన రాజు ప్రవరసేనదేవసేనులకు మధ్యవాఁడు. ఈతనిబ్రాహ్మణమంత్రి అజంతాదగ్గఱ నున్న గుల్వారాలో ఘటోత్కచగుహా నుం దీతనిగుఱించి యొకశాసనమును చెక్కించెను. ఈవంశములోఁ గొనరాజు హరిషేణుఁడు. అజంతయొక్క నెం 16 రు గుహాలో నితని శాసన మున్నది. ఆఱవశతాబ్దమందు చాళుక్యులయధికారము ప్రబలించిన తరువాత నీవాకాటకవంశము క్షీణించెను.

—కా. బ్రహ్మయ్యశాస్త్రిగారు-గతసంచికశేషము.—

ఇఁక వీ రొనరించిన ప్రతివిమర్శన మెట్లున్నదో కనుఁగొందము.

(1) కథాసంవిధానము, (2) రసము, నీతి, (3) పాత్రపోషణముక్రింద, జర్చనీయాంశముల వీరు విడఁదీసిరి. కాన మనమును నట్లే యొనర్తము.

(1) కథాసంవిధానము:—ఈశీర్షికక్రింద నేను జూపినదోషములు, దోషములు కావని సమర్థించుటకై రావుగారు పూనుకొనిరి. మొదటనే కవికిని గావ్యములకును గలసంబంధములను గూర్చి విచిత్రపువ్రాఁతల వ్రాసిరి.

—: కావ్యమున రసము వెలయుటెట్లు? :—

పెద్దనార్యుఁ డేదోయొకకథను దీసికొని దానిని రసవంతము చేయుటలోఁ దననేర్పుఁ జూపక రసవంత మగు మూలకథకై వెదకికొనె ననియు నట్లొనర్చియు నుగూడ సరిగ రసము వెలయింపలేకపోయె ననియు నేనువ్రాసియుండ నాయంశముల ముందుగా నెత్తికొని శ్రీరావుగారు విపరీతసిద్ధాంతములఁగావించిరి. షేక్స్పియర్ మున్నగుపాశ్చాత్యకవులును కాళిదాసులోనగు స్వదేశకవులును గూడ రసవత్తరము లగుకథలనే వెదకికొని వానిని గావ్యములుగా విరచించి రనిరి.

లోకములోని ప్రజలు చక్కనిబాలికలను వివాహముచేసికొందురు గాని నగలునాణెములు పెట్టి దృష్టి కింపుగాఁ జేయఁగలము గదా యని కురూపురాండ్రను వివాహము చేసికొనుచున్నారా యని యడిగిరి? ఈసందర్భములో రావుగారు వ్రాసినవ్రాఁత యసత్యములతోడను నసంగతములతోడను నిండియున్నది. నిక్కమగు ప్రతిభగలకవి యేదో యొకమూలకథను దీసికొని దానినే రసవంతముచేయుటలోఁ దననైపుణ్యమును జూపు ననునది లోకానుభవము కలవారెల్లరును నెఱింగియున్నవిషయమే. మహాకవు లెల్లరు నట్లేయొనర్చిరి కాని రావుగారు చెప్పినట్లు చేయలేదు. ఇందుకు రావుగారు చెప్పినషేక్స్పియర్ మహాకవినే మొదట నుదాహరణముగాఁ దీసికొందము. ఈతఁడు లోకములో వాడుకగా నున్న యల్పసారము గలకథలనే దీసికొని వానిని దనప్రతిభచే రసవంతము చేయుచు వచ్చె నని వ్యాఖ్యాత లందఱును వ్రాసియుండిరి. "ఆజ్ యూ లైక్ ఇట్" (As you like it) అనునాటకపీఠికలో, ఎ. డబ్ల్యు. వెరిటీ (A. W. Verity) అనుపండితుఁడు కవి యేదో సామాన్యకథను దీసికొని దానికి జీవము పోయుచు వచ్చిన ట్లీక్రిందిరీతిని వ్రాసెను.

"He often takes some existing story and shapes it anew to finer issues re-creating its characters and adding others."

మఱియును పాత్రౌచిత్యము, యుక్తి, రసస్ఫురణము మున్నగునవి యన్నియును షేక్సుపియర్ యొక్క ప్రతిభాజనితములే కాని యితరమూలములనుండి పుట్టలేదని వీరే నొక్కి వ్రాసిరి. మూలకథ లనఁబడెడి వానియం దేవిధ మగు విలువయును లేదని కూడ వ్రాసిరి. ఇంకను డాక్టరు ఫర్నిస్ (Dr. Furniss) అను పండితుఁడు షేక్సుపియరునాటకములకు మూలములు (Sources) అని చెప్పఁబడునవి వట్టియాభాసమాత్రము లనియు రాత్రిపూఁట కొంచెము మెఱసి పగటిపూఁటఁ గాంతియింతయును లేక నేలంబ్రాఁకు మిడుంగుఱుంబురువులవంటి వనియు షేక్సుపియరుగ్రంథములందలి మెఱుంగు లన్ననో సదా ప్రకాశించు రత్నములవంటి వనియు వ్రాసిరి. డౌడన్ మున్నగువ్యాఖ్యాతలు నిట్లే లిఖించిరి.

ఇంక, కాళిదాసు వ్రాసిన శాకుంతలమును గూర్చి ప్రసంగించుకొందము. ఈనాటకమూలము భారతమున నత్యల్పముగా నున్నది. శాకుంతలమునందలి రసోత్పాదకము లాతనిప్రతిభాసంభూతములే కాని పైనుండి వచ్చినవి కావని ప్రాజ్ఞులెల్లరు నెఱుంగుదురు. నేను వ్రాసినదాని నెట్లైనఁ బ్రతిఘటించుటకయి యీరావున, కాళిదాసు రసవత్తర మగుమూలమును దీసికొనె నని వ్రాసినను దాము ప్రత్యేకముగాఁ గవులునాటకముల వ్రాసినమార్గమును దెల్పుసందర్భములో రావుగారును దమ "విజయనగరసామ్రాజ్యకవులచరిత్రము"లో నేను జెప్పినయట్లే వ్రాసిరి. వీరు పిల్లలమఱ్ఱి పినవీరభద్రుని గూర్చి వ్రాయుటలోఁ గాళిదాసుని శాకుంతలముం గూర్చి యిట్లు వ్రాసిరి:—

"కాళిదాసునిశాకుంతలనాటకము - భారతమందలి యీయితివృత్తమును శృంగారరసప్రధాన మగునాటకనిర్మాణముఁ గూర్చుకొని నాయికానాయకులశీలములను దిద్దియు నూతనపాత్రములఁ గల్పించియు గథాంశములఁ గొన్నిటిమార్చియు నిట్లనేకవిధములఁ బెంచియుఁ గుదించియు వ్యక్తీకరించియు సర్వాంగసుందరమగు నాటకరాజమును కాళిదాసమహాకవి రచించెను.

* * * * * * *

కాళిదాసుని యప్రతిమానప్రతిభ రసపోషణమందే గాక తత్తదనుకూలమగు కథాశరీరనిర్మాణమునందును గాన్పించుచున్నది."

దీనింబట్టి కాళిదాసునిప్రజ్ఞావిశేష మంతయుఁ దన శేముషీవిశేషమునుబట్టి గ్రంథమును రసవంతముఁ జేయుటలో వెలయుచున్నదిగాని రసవత్తర మగు కథ నెంచుకొనుటలోఁ గాదని రూఢిపడుచునే యున్నదికదా.

మఱియును నందిమల్లయ్య ఘంటసింగయ్యల వరాహపురాణముం గూర్చి ముచ్చటించుచు శ్రీరావుగారే యిట్లువ్రాసిరి.

"మాతృకలో నున్న కథాంశములను మాత్రము లీసికొని వాని ననేకవిధముల రసపుష్టిచేసి పాత్రోచిత, స్థలోచిత వర్ణనముల నలంకృతముగఁ జేర్చి పెంచి సుమనోమనోజ్ఞముగ రచించిరి. సామాన్యముగఁ బ్రతికథయందు నిట్టిప్రత్యేకరసపోషణసంధానము కాన్పించుచున్నను ముఖ్యముగా దుర్జయోపాఖ్యానమునఁ గడుంగడు రమణీయముగ నీప్రక్రమము మెఱయుచున్నది."

మనరావుగా రిట్లు చెప్పిచెప్పి దీనినుండి యొకసామాన్యధర్మము నిక్రిందిరీతిగ వెల్లడించిరి.

"మూలమందలికథారేఖాకృతిని దీసికొని దానిని మాంసమస్తిష్కమసృణమగుసజీవస్వరూపముగ సృజింపఁగల నిసర్గశక్తి మహాకవులయందున్నట్లు వీరియందును గానంబడును. దీనింబట్టి మహాకవులశక్తి యెట్టిదని తేలుచున్నది ? రేఖామాత్రముగానున్నమూలకథలను దీసికొని వానిని రసవంతములఁ జేయునది యని తేలుచున్నది.''

మహాకవులెల్లరును రేఖామాత్రముగా నుండు మూలకథలను దీసికొని వానియందు స్వీయముగ రసము పుట్టింతురనియు, కాళిదాసాదిమహాకవు లెల్లరు నట్లే చేసి రనియుఁ దమ''విజయనగరమునందలి ఆంధ్రవాఙ్మయచరిత్రము'' నందు స్పష్టముగ వ్రాసి యుండియును గూడ నా కిచ్చిన సమాధానములోఁ దద్విరుద్ధముగా మహాకవులెల్లరుఁ దమకావ్యముల రసవంతములఁ జేయఁగల మూలముల వెదకికొనియే యుండి రని వ్రాయసాహసించుట వింతకాదా? నేను వ్రాసినదాని నెట్లైనఁ గాదనుటయే తమపనియా ? సత్యమునం దాదర ముండనక్కఱ లేదా ? కవి రసవంతములగు మూలములకై పరువులిడువాఁ డగుచో నింకఁ దాను జేయు పనియేది ? రసము పుట్టించుపని కావ్యకర్త యగు కవిదే కదా "సాధ్యోహి రసో యథాయథం కవిభిః'' అని కదా వాగనుశాసనుఁడు వ్రాసియున్నాఁడు. కాన మహాకవులు తమకావ్యముల రసవంతములఁ గావించుకొనుటకై రసవత్తరములగు మూలకథల నెంచుకొందు రనుట యుచితముకాదు.

—: కవి తనకావ్యమునకు భర్త యగునా? :—

పెండ్లియాడఁ దలఁచుకొనినవాఁడు సుందరకన్యక నెంచుకొనక నగలుపెట్టఁగలుగుమను గదా యని కురూపురాలి నెంచుకొనునా యనువిషయముంగూర్చి ముచ్చటించుకొందము.

కవి తనకావ్యకన్యకకు జనకుఁడు కాని పెనిమిటి కాఁడు. అనఁగా దానిని సృష్టించువాఁడు గాని పుట్టియున్న దానిని జేపట్టి యనుభవించువాఁడు గాఁడు. కావుననే:—

"క. కవితాకన్యకు నలుగురు, కవి జనకుఁడు బట్టు దాది గణుతింపంగా
నవరసరసికుఁడు పెనిమిటి, యవివేకియె తోఁడఁబుట్టు వనవేమనృపా!"

అని పెద్దలువ్రాసిరి. కాన మనరావుగా రెవనిచేఁ గవితాకన్యక పుట్టింపఁబడునో వానినే పెనిమిటిగాఁ జెప్పుట హాస్యాస్పదముగానున్నది. కవి సృష్టికర్త• కవికిని గావ్యమునకును గల సంబంధమునే రావుగా రెఱుంగరు. వావి వరుసలు లేని వ్రాఁతలు వ్రాసిరి? పైఁగా నిప్పట్టున నన్నుఁ బరిహసింపఁజొచ్చిరి. దాని కేమి. నేను బెద్దనార్యుఁడు రసవత్తర మగు మూలకథ యనఁబడు దానిని గూడఁ బాడుచేసినాఁ డని వ్రాసియున్నాను. వర్ణనాదికముల నొనరించుటలోఁ బెద్దన గొప్పవాఁడే కాని కావ్యమును రసవత్తరముగ జేయుటలోఁ దననేర్పు చూపలేకపోయినాఁడు. కథాసందర్భ మంతయుఁ జెడినది.

—: కథాసంవిధానవిచారము. :—

ఈవిధానములో నీతఁడు మారన వ్రాసిన పురాణగమనికను జాలభాగ మనుకరించెనే కాని దానిని బ్రబంధగమనికలోనికిఁ దీసికొనిరాలేక పోయినాఁడు. అర్థప్రధాన మగుపురాణమునకును రసప్రధానమగు ప్రబంధమునకును గథాకథనములలో భేద ముండితీరును గాన, పురాణకథాప్రణాలికకును, బ్రబంధకథాప్రణాలికకును జాల భేదముండును. ఈవిషయమునై శ్రీరావుగారే యిట్లువ్రాసిరి:—

"మూలగ్రంథ మనఁగా మార్కండేయపురాణము. పురాణగ్రంథము. ప్రస్తుతవిమర్శితగ్రంథము, అనఁగా, మనుచరిత్రము, ప్రబంధగ్రంథము. పురాణములకుఁ బ్రబంధములకుఁ గావ్యశిల్పములోఁ జాల భేదము లున్నవి. పురాణములలో ననేకేతివృత్తములు పరస్పరమిళితములై వచ్చుచుండును. ఒకకథ సాఁగుచునుండఁగా మధ్యమధ్యను జిన్నచిన్నయుపాఖ్యానము లెన్నియోవచ్చుచున్నను నవి యన్నియు సమగ్రముగా నడిపింపఁబడి మూలకథ కెంతమాత్రము నిరోధకములుగా నుండవు. మూలకథ యథావిధిగా సమగ్రము నొందింపఁబడును. కాఁబట్టి పురాణములలో వస్త్వైక్యముకన్న వస్తుభిన్నతయే కాన్పించును. ప్రబంధములలో నట్లుగాక వస్త్వైక్యమే ప్రధానముగా నుండును, గావున నొకయితివృత్తము కథారూపమున విస్తరింపఁబడుచున్నపుడు మధ్యమధ్యను జిన్నచిన్న

యితిహాసములును నంతరకథలును వచ్చుచున్నను నవి మూలకథ కెంతవఱ కుపకరించునో యంతమాత్రమే గ్రహింపఁబడును. కథాప్రణాళిక కంతరాయము గలుగఁజేయు భాగము లన్నియు విసర్జింపఁబడును. ఇట్లు సంధాననియమమును బాటించుటచేఁ గథయందు వస్త్వైక్య మేర్పడుచున్నది. సామాన్యమున నేప్రబంధముఁ జూచినను గథాకథన మీవిధముగనే యుండును గాని యన్యథా యుండదు."

మఱియును శ్రీరావుగారు స్వారోచిషమనుజననమునకు నిబ్బరముగా నడిపించెడు కథాభాగములను కథాపాత్రములనే యెత్తికొని కథాప్రణాళికనుసాగింపవలెనని కూడవ్రాసిరి.

పురాణమును ప్రబంధములోనికి మార్చునప్పుడు తప్పక యీపద్ధతియే యుండవలెనని నొక్కివక్కాణించిన శ్రీరావుగారు తాముచెప్పిన క్రమానుసారముగా మనుచరిత్ర మున్నదో లేదో విమర్శించి చూచుకొనక తమకుఁ దోఁచినరీతిగాఁ గథాసంవిధానముం గూర్చి యవిచారపూర్వక మగువ్రాఁతను వ్రాసివేసిరి. రావుగారితప్పును దెలిసికొనుటకై వారు పెద్దనార్యుఁడు మనుచరిత్రమునందు దేనిని జెప్పినూహాతోఁ దనపొత్తము వ్రాసె ననెనో యది ముందుగాఁ దెలిసికొందము. "ఈవిషయమునుఁ బెద్దన్నగారు చెప్పఁదలఁచుకొనినది స్వారోచిషమనుసంభవము. అనఁగా స్వరోచికి మనువుపుట్టుట" అని మనరావుగారువ్రాసిరి. మనుచరిత్రములో స్వరోచికి మనువుపుట్టుట ప్రధానకథ గావున దానికి నిబ్బరముగాఁదీసికొనిపోవునట్టి యనఁగా దానికుపకరించునట్టి కథలను పెద్దనార్యుఁడు చెప్పెనా లేక, దానికి సంబంధములులేని కథలను గూడఁ జెప్పెనా, యని విచారించి చూచుకొందము. ఇంకను "అంతఃకథను బెంచి ముఖ్యకథ కంతరాయము కలుగఁజేయకుండుట కథాసంవిధానమున కొకగుణవిశేషమై యుండు నని కూడ రావుగారు వ్రాసిరి, కావున, పెద్దనార్యుఁడు ముఖ్యకథ కంతరాయము కలుగురీతిగా, యంతఃకథలను బెంచివేసెనా లేదా యనువిషయము కూడఁ జూచుకొనవలసియున్నది.

పరికించి చూడ మనోరమాకుఁలకథలు మనుసంభవమునకు నేవిధ మగు సంబంధమును లేనివిగాఁ గాన్పించుచున్నవి. మనోరమాకులు స్వారోచిషునకు మాతలు కారు. అతనితల్లి వనదేవత. ఆమె స్వరోచికి భార్యకాదు, కాన, మనోరమాకులు స్వారోచిషునకు సవతితల్లులుకూడఁ గారు. మనోరమాకుల వివాహమైనపట్టుననే స్వరోచి వనదేవతనుగూడఁ జేపట్టెనేమొ. ఆకారణముచే నీచే

పట్టుట లన్నింటిని గవి వరుసగాఁ దెలిపినాఁ డేమో యనుకొనుటకును నవకాశము లేదు. ఏమన-మనోరమాదులవివాహ మైనతరువాత బహుకాలము వారితోఁ గాఁపురముఁజేసి పుత్త్రులను బడసి వారికి రాజ్యముల నొసంగి వైరాగ్యము నొంద సిద్ధముగా నున్నస్వరోచి మరల సందర్భము లేకుండ వేఁటకుఁ జనియెను. ఇది రెండవవేఁట. ఆసమయమున వనదేవత తారసింప నామెను గూడఁగా మనువు పుట్టెను. కథాసందర్భమును నతుకుటలోఁ గవి తడఁబడి వేఁటలను రెండింటిని గల్పించె. మొదటివేఁటలో స్వరోచి మనోరమాదులను జేపట్టెను. రెండవ వేఁటలో వనదేవతను గూడె. మూలములో లేనిమొదటివేఁటను దీసివేసి రెండవ వేఁటనుమాత్ర ముంచి యిందు వనదేవతకును స్వరోచికిని సంబంధము గలిపినఁ గథాప్రణాలిక సరిగ నడచిపోయియుండును. చెప్పినదంతయు మూలకథకు నిబ్బరముగఁ దీసికొనిపోవునదిగ నుండియుండును. అట్లు చేయక పురాణకర్త యగు మారనకథాప్రణాళిక ననుసరించి ప్రధానకథ కిసుమంతయు సంబంధము లేని మనోరమాదులకథలను మహాకవి తనప్రబంధమునఁ గూడ నెక్కించి పురాణకథలోఁ జేయవలసినమార్పులను జేయకపోవుటచే ననవసరముగను నతివిస్తారముగను గథ పెరిఁగిపోయినది. ప్రధానకథ కంతరాయము వాటిల్లినది. ఈవిషయమై శ్రీ అలంపూరు కృష్ణస్వామిగా రీసంవత్సరపు త్రిలింగలలో నిట్లువ్రాసిరి:—

“ఈకథల పరంపర కావ్యమునకు ఏకత్వమును సంపాదించే సమవేతాలైన అంగాలు కావు ఇవి అతుకులు. కనుక యిం దే భాగాన్ని తీసివేసినా స్వారోచిషమనుసంభవమనే ప్రధానకథ కేలాటికొతీ కలుగదు. ఈకథలన్ని గ్రంథములోని ప్రధానకథకు ఏకత్వం సంపాదించే శక్తికలిగిన భాగాలు కావు. కథానిర్వాహానికి సహితం తోడ్పడటం లేదు. కనుక ఐకార్థ్యసిద్ధి కలిగేటట్లు కావ్యాన్ని కావలసిన మార్పులు చేయక పురాణకథగానే కృతికర్త రాశా డని తెలుపుచున్నాను.”

మనోరమాదులకథ లిట్లు మూలకథ కంతరాయము కలిగించు ననవసరభాగములై యున్నవి, గాన, రావుగారు చెప్పినపద్ధతి ననుసరించి వానిని బ్రబంధము నుండి విసర్జించివేయవలసినది.

పోనిం డీకథలను సంగ్రహముచేసి యైనఁ జెప్పె నేమో యనుకొందు మనిన నట్లైనఁ జేయక వీని నతివివరముగాఁ బెంచి వర్ణించి మూలకథను నతిసంగ్రహము చేసి మనపెద్దన చెప్పెను. కాన నంగము లతివిస్తారములై దుర్భరాకృతి నందెను. ఉత్తమాంగ మన్ననో పొన్నకాయవలె నత్యల్పమై యుండెను. కథాశరీ

రము సీరీతిగా మన పెద్దనార్యుఁడు వికృతాకృతిలోనికిఁ దీసికొనివచ్చెను. మనో రమాదులచరిత్రము లంగములే కావు. అయినను బెద్దనార్యు నెట్లైన సమర్థించు టకై యంగములుగాఁ దీసికొనినను నవి 'సెట్టి సేరు లింగము పదిసేరు' లన్నట్లు ప్రధానాంగములకంటె విపరీతవృద్ధి నంది యుద్దండాకారము దాల్చె.

కావ్యమున ననవసరముగను హానికరముగను బెరుఁగు కథాభాగములు దేహముపై బయలువెడలు కంతులు వంటివిగను వ్రణముల వంటివిగను నుండు నని పెద్దలు చెప్పిరి. కాళిదాసు తనకుమారసంభవములో మైనాకజననముఁ గూర్చి యించుక ముచ్చటింప వ్యాఖ్యాతలు కుమారసంభవములో మైనాకుని ప్రశంస యేలయని శంకించుకొని యెంతయో శ్రమపడి దానినె ట్లెట్లో సమర్థించుకొనిరి. పార్వతి యభ్రాతృకన్యగాదనియుఁ గావున వివాహయోగ్యయే యనియుఁ దెలుపుటకై మైనాకజననప్రశంస పెట్టఁబడిన దనిరి. అట్టిస్థితిలో మనోరమాదులకథలకు మనుచరిత్రలో గతియెట్లు కలుగఁగలదు? ప్రధానకథ కుపకరింపని యీ కథలే చాల హెచ్చిపోయినవి. విమర్శకులు చెప్పినట్లుగా రసికు లగుచదువరులకు నవి చాల విసువును బుట్టించుచున్నవి. కథాకథన మిట్లుండుట ప్రబంధగమనిక కాదని శ్రీరావుగారే తమవిమర్శనములో న్యాక్షిప్తమైయున్నారు గావున రావుగారు వ్రాసినవ్రాఁత లీపట్టున మనుచరిత్రమునకు హానినే గలిగించుచున్నవి.

ప్రవరచరిత్రమును బెద్దనగ్రంథములో నతివిస్తారముగానే పెంచివేయఁబడినది. ప్రధానకథకుఁ బ్రవరరూపమాత్ర మించుక యుపకరించుచున్నది. అంతమాత్రముచే నాతనికథాపూర్వోత్తరముల నన్నింటి నతివిపులముగా వర్ణించుట యేల? స్వారోచిషుని తండ్రియగు స్వరోచినిబుట్టించిన గంధర్వుని పూర్వవృత్తాంతమే యిందుఁ బ్రధానముగానిచోఁ బ్రవరునిపూర్వోత్తరకథ లెట్లు ముఖ్యములు కాఁగలవు? ప్రవరునికథ మనోహరమైనదే కావచ్చును. అయినను దాని నతివిపులముగాఁ బెంచి వ్రాయుటయు మూలకథను సన్నగిల్లఁజేయుటయు రసికాహ్లాదమును గలుగఁజేయఁజాలవు. మనకవికి మఱొకప్రయోజన మనుండుటచేఁ, బ్రవరాదులకథలను నతిమాత్రముగాఁ బెంచివేసె. నేను నావిమర్శనములో "స్వారోచిషమనుసంభవమునకుఁగూడ మనోరమాదులచరిత్రములు కారణములు కావు" అనియు, "ఇందు నాయకుఁ డొకఁడు కాఁడు. నాయిక యొకర్తుక కాదు. కథ యొకటిగాదు." అనియు వ్రాసియున్నాను. ఇంతయేల యించుమించుగా విమర్శకు లెల్లరును బెద్దనగారికథావిధానము సరిగ లేదనియే వ్రాసిరి. పెక్కేల పూర్వకవి

యగురామరాజభూషణుఁడును గథాక్రమము ప్రౌఢముగ లేదని యీక్రిందిపద్య ములో సూచించె:—

ఉ. "కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము లాద్యసత్కథల్
వావిరి పుట్టురత్నము లవారితసత్త్వవికల్పనావిభూ
షావహపూర్వవృత్తములు సానలఁదీఱినజాతిరత్నముల్"

ఇది పెద్దనకథావిధానము నాక్షేపించునదియే యని రసజ్ఞులు చెప్పుదురు. శ్రీరావుగా రీయాక్షేపణములకు సమాధాన మీయలేదు. సరికదా పైనఁ దెలి పినరీతిగా పెద్దనగారు ప్రబంధనియమములఁ బాటింపలేదను సంశమును దమవ్రా తలనుబట్టియే తేల్చిరికాని పాపము వీరాసంగతి నెఱుంగలేకపోయిరి. కథావిధా నములోని యతుకులలోఁ గలిగినదోషములం గూర్చి నేను గొంత ముచ్చటించి యుండ దానిని గూర్చి యేమేమో చెప్పఁబోయిరి కాని యదియు సరిగలేదు. ఆవి షయమై ముందుముచ్చటించెద.

—: గ్రంథనామముంగూర్చి :—

మనుచరిత్రములోని కథాసంవిధానము సరిగలేదు. కావుననే గ్రంథనా మము సరిపడలే దని విమర్శకు లనేకు లాక్షేపించిరి. ఈయాక్షేపణము నేను జేసినట్లు రావుగారు తెగించి వ్రాసిరి, కాని, నే నట్లెచటను వ్రాసియుండలేదు, సరి కదా "పే రేదియైనను నంతగా హానిలేదు. అది యొకయాక్షేపణము గాదు" అని నావిమర్శనములో వ్రాసితిని. అయినను రావుగారు నావ్రాసినదానిని దిన్నఁగఁజూ చుకొనక పేరునుగూర్చి నే నధిక్షేపించినట్లు భ్రమపడి తమభ్రమాజనిత మగు నాక్షేపణమును నిరోధింపఁ బెద్ద డాంక్విక్సాటీయార్భాటము గావించిరి*

'తుదకు వీరు చెప్పిన సమాధాన మే దన మనుచరిత్ర మనుపేరు పెద్దనా ర్యుఁడు వాడినదికాదనుట-అందుమూలముచేఁ బెద్దనపాత్రము చరిత్రముకాదనుట- ఇది తప్పుటూహ-పెద్దనార్యుఁడు తనమనుచరిత్రములోఁ దాను వ్రాసినది స్వారో చిషునిచరిత్రమనియే యీక్రిందరీతిని వ్రాసె.

---

* పాశ్చాత్యసారస్వతములో "డాంక్విక్ సాట్" అను శూరంమన్యుఁడు వర్ణింపఁబడియు న్నాఁడు. అతఁడు చాల పిచ్చియూహలు కలవాఁడై శూరత్వము వెల్లడించుకొనుటకై లేనిపోని యార్భాటము లొనరించె. నీటియంత్రాదులను గని దేశముపై దండెత్తివచ్చిన రిపులనుగా భావించి వానిపైకి దండెత్తె. మనరావుగారును స్వభ్రాంతిజనిత ప్రతివాదములఁ బ్రతిఘటించుటలో నార్భాట ముఁ జూపిరి.

క. కోరిక నీస్వారోచిషు, చారిత్రము వినిన వ్రాయఁ జదివిన ధనధా
న్యారోగ్యపుత్రవంతులు, నైరూఢిగఁ గండ్రు పిదప నమరత్వంబున్.

కాన రావుగారు వ్రాసినదంతయుఁ దప్పే. సంభవ మనినను నుత్తరకథను జెప్పవచ్చును. కాళిదాసు నన్నెచోడుఁడు మున్నగువా రట్లు తమకుమారసంభవములలోఁ జెప్పలేదా! అదిగాక పెద్దన చరిత్రమనియే స్పష్టముగా వ్రాసియుండియును గూడ దానిం జెప్పక కథను సన్నగిల్లఁజేయుట యెట్లుచితమగును? మఱియును మనుచరిత్ర మనుపేరు మృచ్ఛకటికాదులవలె సాంకేతికనామము కాదు. గ్రంథమం దున్న యితివృత్త మేదో దానిని దెలుపు సార్థకనామమే. ఈసందర్భములో రావుగారు వేణీసంహారాదిసాంకేతికనామములమాట తలపెట్టుట యధికప్రసంగ మగును. అది యటులుండ నీసాంకేతికనామములం గూర్చి ముచ్చటించుటలోఁ గూడ వీరు ప్రమాదమునకు లోనైరి. "వేణీసంహారమనుపేరువలన ద్రౌపదీమానభంగచరిత్ర తెలుపఁబడుచున్న దని వ్రాసిరి. అట్లు చెప్పుటకు వలనుపడదు. దుశ్శాసనుఁడు చేసిన కేశసమాకర్షణము ద్రౌపదీమానభంగకథను దెలుపును గాని భీముఁడు చేసిన వేణీసంహారము కృష్ణామానభంగకథను దెలుపదు. వేణీసంహారము భారతకథను ముఖ్యముగా యుద్ధకథను దెలుపును. అనఁగా ద్రౌపదీమానభంగమూలకముగాఁ బుట్టిన తదనంతరచరితను దెలుపును. శ్రీరావుగారు గ్రంథములను దిన్నఁగఁ జూచుకొనక చూచినపదము నర్థముచేసికొనక తామువ్రాయువ్రాఁతల మూలముగా వచ్చుభావమునైన సరిగఁ దెలిసికొనక, నన్నాక్షేపించుటయే ప్రధానముగాఁ బెట్టుకొని పెడచేతివ్రాఁతలు వ్రాసివేసిరి. సత్యము చెప్పవలసివచ్చుచో రావుగారివ్రాఁతలను బట్టిచూచిన- పెద్దనార్యునికథాసంవిధానము మఱింత చెడిన దని రూఢిగాఁ దేలుచున్న దనిచెప్పవలెను.

—: పాత్రపోషణము :—

ఇఁకఁ బాత్రపోషణముం గూర్చి ప్రసంగించుకొనవలసియున్నది. కాని తద్విషయమై ముచ్చటించుకొనుటకు ముందుగా రావుగారు నాయం దీసందర్భమున నెంచిన మఱియొక విశేషదోషముం గూర్చి చర్చించుకొన నవసరము కలిగినది. అదియేదియన "పాత్రోచితవాక్యములనుఁ గవియభిప్రాయములుగఁ బరిగణించుట" యంట! "ఈదోషము విమర్శిగారివ్యాసమునఁ బలుతావులఁ గాన్పించుచున్నది" అని శ్రీరావుగారు వ్రాసిరి. వీరు నేను వ్రాసినదానిని దిన్నగఁ జూచుకొనక యీవిచిత్రాక్షేపణమును గావించిరి.

—: పాత్రవాక్యములు కవివిగాఁ దీసికొనఁబడెనా ? :—

నే నెచ్చటను బాత్రోచితవాక్యములను గవిభావములను గాఁ దీసికొని యుండలేదు. పైఁగా నట్లుచేయఁగూడ దనియే నిర్ణయించితిని. ఎట్లన్న; నామొదటి విమర్శనములోనే "ఇవి కాముకులమాట లగుచోఁ గామాంధు లిట్లు తలంతు రని భావించుకొందుము. ఇది యట్లుగాక కవి తేల్చిన భావమై యున్నది." అని సూర్యాస్తమయవర్ణనవిమర్శనములో వ్రాసియుంటిని. దీనింబట్టి పాత్రోచితవాక్యములఁ గవిభావములనుగాఁ దీసికొనరా దనియుఁ బాత్రోచితవాక్యములు గాక, కవివాక్యములై యుండునవి యేవియో వానినే కవియభిప్రాయములనుగాఁ దీసికొనవలయుననియుఁ దేలుటలేదా ? నేనిట్లు వ్రాసినసంగతి రావుగా రెఱుంగుదురు. నాయీవాక్యమును వారు తమవిమర్శనములో ననువదించుకొనిరి. మఱియును నాద్వితీయవిమర్శనములో, ననఁగా కీ. శే. కేతవరపు వేంకటశాస్త్రిగారి కిచ్చినసమాధానములో "వెలిఁబెట్టిరే బాడబు" లనుపద్యముంగూర్చియే చర్చించుచు నీక్రిందిరీతిని స్పష్టముగ వ్రాసియుంటిని. "వెలిఁబెట్టిరేబాడబు" లనుపద్యము హానికర మైనది గా దని నేనును నంగీకరించితిని. ఏమన-నయ్యది కామాంధులగువారి యూహా లెట్లుండునో తెలుపునదికాని ధర్మనిర్ణయము చేయునది కాదు. దీనింబట్టి "వెలిఁబెట్టిరే" యనుపద్యమునందలి పలుకులు పాత్రోచితవాక్కులుగానఁ గవి తేల్చినధర్మముగాఁ దీసికొనరా దనియే నేను దేల్చినట్లు నిస్సందేహముగాఁ దేటతెల్లమగుటలేదా? ఇట్టిపాత్రోచితవాక్కులఁ గవివాక్కులనుగాఁ దీసికొని గ్రంథమును నీతిబాహ్యమని నిందించినవారు నవనాగరకులు. అనఁగా వీరేశలింగము పంతులుగారు మున్నగువారు. ఈపంతులుగారు తాము వ్రాసినకవులచరిత్రములో శశాంకవిజయముంగూర్చి వ్రాసినవ్రాతలో కాముకురా లగు తార "వెలిఁబెట్టిరే" యను పద్యమందలి భావమువంటి భావమును "సీ. కన్నకూఁతురటంచు నెన్నక.................. దూఱదవు నిను చలపోరి దోషకారి." అని తేల్చియుండఁగా దాని నాధారముగాఁ దీసికొని కవిని నాతనిగ్రంథమును బెక్కుభంగుల నిందించిరి. ఇట్టిభావములఁ దేల్చుపద్యములు నీతిబాహ్యము లనిరి. కావున నవనాగరకుల యభిప్రాయమును దెలుపుసందర్భములో "వెలిఁబెట్టిరే" యనుపద్యము కూడ నీతిబాహ్యమే యగు నని నేను వ్రాసితిని. అది నాయభిప్రాయము కా దనియుఁ బాత్రోచితవాక్యము కావునఁ గవివాక్యముగాఁ దీసికొనరా దనియు విస్పష్టముగా లిఖించితిని. నవనాగరక వాక్యములనుగా నేను దెలిపిన వానిని

నావాక్యములనుగాఁ దీసికొని రావుగారు తప్పువ్రాఁతలు వ్రాయుటయే గాక యీ ఘట్టములో, నిరర్థకవాగ్వల్లీబంధనిర్మాణము చాలవఱకు గొనరించిరి. పాత్రవాక్కు లన్నియుఁ గవివాక్కు లని శాస్త్రిగారు చెప్పుచో శూద్రకుఁడు శకారునివలె జారుఁడు, శర్విలకునివలె చోరుఁడు, షేక్స్పియరు ఫాల్స్టాపువలె ముండలమిండఁడు, మాక్బెత్ సతివలె శిశుహంతకుఁడుఁ గావలె ననియుఁ గవు లెల్లరును దుర్మార్గు లై యుండవలయు ననియు రావుగారు వ్రాసిరి! ఇది యొట్టి యధిక ప్రసంగము. నేనెచ్చటను బాత్రవాక్కులఁ గవిభావములనుగాఁ దీసికొనలేదు.

ఇఁకఁ బ్రవరపాత్రముం గూర్చి ముచ్చటించుకొందము.

—: పెద్దన ప్రవరునిమూఢుని జేయుట :—

మనుచరిత్రమునందుఁ బాత్రము లెట్లు చిత్రింపఁబడియుండినవో వీరెఱుంగరు. ఆగ్రంథరాజమునుబట్టి ప్రవరాదు లెట్టివార లగుచున్నారో నేను నావిమర్శనములోఁ దెలిపియుండ నాయూహాలు మనుచరిత్రమునకు సంబంధములేని క్రొత్తయూహాలనుగా రావుగారు వ్రాసివేసిరి. పాపము వీరు మనుచరిత్రమునైనఁ దిన్నఁగఁ జూచుకొనలేదు. ప్రవరుని నేను మనుచరిత్రమునకు విరుద్ధముగా నిందార్హుని జేసివేసినట్లు వీరు సాహసించి లిఖియించిరి. ఆవిప్రోత్తముని నిందార్హునిజేసినవాఁడు పెద్దనార్యుఁడు కాని నేను గాదు. మారనగ్రంథమునుబట్టి చూడఁ బ్రవరుఁడు మిక్కిలి ప్రాజ్ఞుఁడుగను నుత్తముఁడుగను గాన్పించుచున్నమాట నిజము. అట్టి మహనీయుని మనపెద్దనార్యుఁడు స్వప్రయోజనము నిమిత్తమై పనిపూని మూఢుని (జేలను గోలను) జేయుచు వచ్చినాఁడు. రావుగారీసంగతిని దెలిసికొనఁజాలక తబ్బిబ్బై పెద్దన యట్లెచట వ్రాసె నని శంకింపఁదొడంగిరి? ప్రవరుఁడు వైదగ్ధ్యము లేనిమూఢుఁ డని యాంధ్రకవితాపితామహుఁడు తనమనుచరిత్రములోనే తనవాక్యములయందే తెలిపియున్నాఁడు, గనుఁడు—

—: ప్రవరుఁ డవిదగ్ధుఁ డని పెద్దన యెటఁ దెల్పె? :—

ప్రవరునియందు మోహము పెట్టుకొని యాతఁడు లభింపమి విరహతాపతప్తయై యున్న వరూథినిని బ్రవరవేషముచే వంచించి పొందనిశ్చయించుకొనిన గంధర్వుఁ డావిప్రవేషముతో నామెయు నామెసఖులును గలతావునకుఁ బోయి యున్నప్పు డచటజరిపిన చర్యలలో మాయాప్రవరుఁడు తాను రసికుఁడై యుండియును గూడఁ దాను ప్రవరవేషమును ధరించి యుండెను గావునను, నాప్రవరుఁడు మూఢుఁడు గావునను దాను మూఢత్వము నడుగడుగునను జూపఁజొచ్చె నని పెద్దనార్యుఁడు స్వవాక్యములలో నిట్లులిఖించె.

"సీ. కొనసాగి కామినీగోష్ఠిఁ బ్రౌఢములైన యునుటుఁజూపుల తెప్పతుదలనాచి
సంతసంబున ముఖాబ్జమునందుఁ జిఱునవ్వు కందళింపకయుండ డింపుపఱిచి
పొంగారు మైఁదోఁచు శృంగారచేష్టలఁ దమిఁదెచ్చికోలుమౌగ్ధ్యమున డాఁచి
పొడము రసావేశమునవచ్చుపక్షోక్తు లోదవి నాలుకకు రాకుండఁగ్రుక్కి
మస్తకమువాంచియుసురనిమానముద్ర, నేలబొటవ్రేలవ్రాయుచు నిలిచి కొంత
సేపు వెకవెక చింతించి శిరసాకింత,యెత్తి సన్నంపుఁజెలుఁగుతో నిట్టులనియె."

నేను బైనజెప్పినభావ మంతయు నీపద్యములో నిమిడియున్నది. టీకాకారు లీపద్యభావముంగూర్చియిట్లువ్రాసిరి. "ఆప్రవరుని రూపము ధరించిన గంధర్వుఁడం దులకుఁదగినట్టికాముకురాండ్రతోడి సాంగత్యములందుఁదనకలవాటుపడిన దిట్టతనంపుఁజూపులను ఇష్టసిద్ధియయ్యె ననుసంతోషముచేత ముఖమునందుఁదోఁచుచిఱునవ్వను ఆయువతిదగ్గఱ వచ్చుటంబట్టి తనంతటఁ బొంగివచ్చుచున్న శృంగారచేష్టలవలనితమకమును, మోహరసమువలనిమైమఱపుచేత నోటవచ్చు సరసపుమాటలనుదనలోనేయణఁచుకొని వేషమునకుఁదగినట్టి లేనిముగ్ధభావమును దెచ్చుకొని" (పెద్దన యిచట మౌగ్ధ్య మనుపదమునే వాడినాఁడు.) ఈపద్యమునుఁబట్టి ప్రవరుఁడవిదగ్ధుఁ డని పెద్దనతలం పైనట్లు గా విస్పష్టముగాఁ దేలుటలేదా? ఇవి కవివాక్యులు గాని పాత్రోచితవాక్యులు కావు. మఱియు ను పెద్దనార్యుఁడు ప్రవరుని గ్రూరునిగను మహీసురాధమునిగను జేసిన సూర్యాస్తమయవర్ణనపద్యమును రావుగారే యుదాహరించి యందలివాక్యులు కవివాక్యులే యని యంగీకరించుటయేగాక యిచట పెద్దన పెద్దతప్పే చేసినాఁ డని వ్రాసియుండిరి. దీనింబట్టి పెద్దన ప్రవరుని మూఢునిగను నధమునిగను జిత్రించివైచె ననుటకు సందేహ మేమైన నుండఁగలదా? నేను నాద్వితీయవిమర్శనములో "కొనసాగికామినీగోష్ఠి"యను పద్యము నుదాహరించి దానిమూలముగఁ బ్రవరునిఁ గవి మూఢునిఁ గావించె నని వ్రాసియుంటిని. ఆవ్రాఁతనైన రావుగారు చూడకొనసలేదు. నిరంకుశముగ నిస్సారవాదమును గావించిరి. పెద్దనార్యుని భావమందే ప్రవరుఁడు మూఢుఁ డని తేలినది గాన వరూథినీసఖులు పలికిన 'బేల' 'గోల' యనుమాటలు సత్యముగ బేలతనమును, గోలతనమును దెలుపునవిగానే భావింపవలసియుండును. కాఁబట్టియే రావుగారి విదగ్ధు లగురామచంద్రరావుపంతులుగారును, తేవప్పెరుమాళ్లయ్యగారును బ్రవరుఁడు నిజముగ బేలయు గోలయునై యున్నాఁడని తెల్పిరి.* రావు

* శ్రీ న్యా. కృష్ణారావు, పంతులు బి. ఏ., బి. యల్., గారు, లోకజ్ఞానశూన్యుఁడని తేల్చిరి.

గారీసంగతుల వేనిని జూచుకొనక వరూథినీసఖుల మాటలు మాత్రమే నేనాధారముగాఁ దీసికొని ప్రవరుని బేలయని తెలిపినట్లుగ భావించుకొని నన్నుఁ బరిపరి విధములఁ బరిహసింపఁజొచ్చిరి! వరూథినీసఖులు సరసతవిూఱ బేల యనక మోటుతనము పూని నపుంసకుఁ డనినచో నా వాక్యముల యథార్థముగ నమ్మి నీవును బ్రవరుని నపుంసకుఁ డనువాఁడవే కదా యని నన్ను వేళాకోళముచేసిరి. వరూథినియును నామె సఖులును నే కాలమున నెచ్చట ప్రవరుఁ డుండెనో యాకాలమున నచ్చట నుండి యాతని స్వయముగఁ జూచినవారు. అట్టివారు ప్రవరుని నపుంసకుఁ డనినచో నీకాలమున నిచ్చటనున్న నేనది కాదనియు నాతఁడు పుంస్త్వము గలవాఁడే యనియు నెట్లు తెలుపఁగలను? ఆధార మేదియును లేదు. ప్రవరుఁడు సంతానవంతుఁ డని కూడఁ దెలుపఁబడియుండలేదు. మఱియును వరూథినికి సంతానము పుట్టించుటకయి మొదట నామె యున్నతావునకుఁ దీసికొనిపోఁబడినాఁడు. కాని యందులకు వినియోగించుకొనకయే త్రోసివేయఁబడినాఁడు. పిల్లలఁబుట్టించుపనికై రావుగారి వియచ్చరప్రవరుఁడు నియమింపఁబడినాఁడు. ఇంకఁ బ్రవరుఁడు పుంస్త్వముగలవాఁ డగునో కాఁడో తెలుపుటకు నస్మదాదుల కవకాశ మెట్లుండఁగలదు? అట్లు తెలుపుటకుఁదగిన యాధారము రావుగారికిఁ గాన్పించినది కాఁబోలు? దానికేమి? ప్రవరుఁడు బిడ్డలఁబుట్టించుపనికై వినియోగింపఁబడలేదు. కాన నాతని పుంస్త్వవిషయక చర్చ యనవసరము. ప్రవరుఁడు పెద్దనార్యుని వాక్కులను బట్టియే మూఢుఁడు గావింపఁబడినాఁడు. వరూథినీసఖులు బేల యనునట్లు చేయఁబడినాఁడు. ఇంతయేల ప్రవరుఁడే తాను 'బుద్ధిజాడ్యజనితోన్మాదుఁడ'నని చెప్పుకొనుస్థితికిఁ దేఁబడినాఁడు. ఇంక, పెద్దనచేఁ బ్రవరుఁడు మూఢుఁడుచేయఁబడినాఁ డనుటకు సందేహ మెట్లుండఁగలదు? పెద్దన ప్రవరునిఁ దనయిష్టమువచ్చినట్లాడించినాఁడు. ఇష్టము వచ్చినవేషము వేయించినాఁడు.

—: ప్రవరుని వేషముంగూర్చి :—

ప్రవరుఁడు విరాగియనియుఁ గర్మఠుఁ డనియు నమాయికుఁ డనియు నదాంభికుఁ డనియు రావుగారు సెలవిచ్చిరి. అట్టి ప్రవరునిచే మన పెద్దన శృంగారప్రియులగుదాంభికులు వేయువేషమును వేయించెను. మొలకు బంగరుబిళ్లలమొలత్రాడు, రాకట్టు, బంగరుపనిగల యురుణాంశుకోత్తరీయము, పిఱుఁదులవఱకు వ్రేలాడు జుట్టుముడిమున్నగునవి యాతనికిఁ దగిలింపఁబడినవి. ఇట్టివేషము శృంగారపురుషవేషమని రావుగారును నంగీకరించిరి. కాని యాకాలములో శ్రోత్రియయువకులు

గూడ నిట్టివేషమే వేసెడివారనియుఁ గావునఁ బెద్దనచేసినవర్ణనము కాలానుగుణముగా నొప్పేదైయున్న దనియు వ్రాసిరి! ఇటఁ గాలానుగుణ మన నేకాలమో? ప్రవరునికాలమా లేక పెద్దనకాలమా? పోనిండు. ఏదో యొకకాల మనుకొందము. కాని ప్రవరునివంటి విరాగు లెన్నఁడు బెద్దనవేయించిన రీతి వేషములను వేసియుండలేరు. అట్లు వేసెడివారనుటకై రావుగారు శ్రీనాథకృత శివరాత్రిమాహాత్మ్యమునుండి యొకపద్యము నుదాహరణముగా నిచ్చిరి. ఆపద్యము స్మార్తబ్రాహ్మణయువకుని వర్ణన మైనమాట నిజము. అందలి వర్ణనము పెద్దనచేసిన వర్ణనమునంటిదిగా నేయున్న మాట యు నిజము. కాని యాబ్రాహ్మణయువకుఁడు ప్రవరునివంటి సౌశీల్యాదులుగలవాఁడు కాఁడు. పరమనీచుఁడు. కాముకాధముఁడు. శృంగారవేషములను వేసికొని యువతీజనమును దనవశముచేసికొనఁ జూచుచుండెడివాఁడు. స్వకులధర్మమును విడిచి రాచతికపుగోటు మున్నగువానిని ధరించెడివాఁడు. ఇట్టివానివేషము పైరీతిగా దాంభికత్వముతోఁ గూడుకొనుటలో వింతయేమున్నది. కేవల శృంగారప్రియుని వర్ణించుటలో శ్రీనాథుఁడు పాత్రమునకుఁ దగినవేషము వేయించియుండఁగా నాపద్యమును బాత్రాపాత్రవిచారము చేయక పెద్దనార్యుఁ డనుకరించి గ్రంథమును బాడుచేసెను. శ్రీనాథునివిప్రకుమారుఁడు ముండలమిండఁడు. ఒకమాలదానితో సంభోగించు స్థితిలోనికిఁ గూడ వచ్చినాఁడు. ఇట్టివానివేషమును మనపెద్దనార్యుఁడు పరమయోగ్యుఁడగు ప్రవరునిచే వేయించుట యెంత యనుచితమో వేఱుగఁ జెప్పవలయునా? రావుగారిమచ్చువిమర్శనము పెద్దనను హాస్యాస్పదునిఁ జేయుట కక్కఱకు వచ్చుచున్నది, కాని, కాపాడుట కక్కఱకు వచ్చుట లేదు. రావుగారు శ్రీనాథునిపద్యమునంతను నుదాహరింపక "సరిగొన్న వెలిపట్టు జన్నిదంబులతోడ రత్నాలతారహారముధరించి" యనుమొదటిపాదమును మాత్రమే యుదాహరించిరి. పద్యమునంతను నుదాహరించిన "గీ. ఆత్మవంశపరంపరాయాతమైన, వైదికాచారమార్గంబు వక్కణించి, యూరజము రాచతికమును నలవరించి! నగరివీథులఁ జరియించుఁ బ్రెగడసుతుఁడు." అనుమాటలంబట్టి రహస్యము బయలుపడిపోవు ననుభీతిచే రావుగారు పద్యముయొక్క మొదటిపాదము మాత్రమిచ్చిరి. ఈరీతిగా లోకమును మోసముచేసి యైన నావ్రాసినదానిని గాదనుటకై శ్రీమదచ్యుతరావుగారు హాస్యాస్పద మగు ప్రయత్నము గావించిరి. వీరిచ్చిన ప్రమాణముం గన నాకును నొకకథ జ్ఞాపకము వచ్చుచున్నది. తొల్లియొక యిల్లాలు తనపిల్లకుఁ గ్రొత్తగ రాకిడి వేయ దలఁచుకొని యొక వృద్ధబ్రాహ్మణుని

జూచి నేఁడు రాగిడి నూతనముగా ధరించుటకుఁ దగిన మంచిదినమా యని యడిగెను. నేఁడు సోమవారము "కుర్వీత బుధసోమయోః" అనినాఁడు, కాన, మంచి దినమే యని యాతఁడు పలికె. అది తలపనికిఁ గాదా యని యామె యడిగినది. రాగిడి ధరించుట మాత్రము తలపని కాదా యని యాతఁడు సమాధానముఁ జెప్పె. ఈవృద్ధవిప్రుఁడు ప్రమాణముచూపుట యెంతసరసముగ నున్నదో మనరావుగారు పెద్దన్నను గాపాడుటకై చూపిన ప్రమాణమును నంత సరసముగా నున్నది. పాపము రావుగారి జ్ఞాన మపూర్వ మైనదిగాఁ గాన్పించుచున్నది. నేను మార్కండేయపురాణముల ననుసరించి ప్రవరాఖ్యుని సర్వోత్తమునిగానే యాక్రిందిరీతిని వర్ణించితిని. "ప్రవరుఁడు వీరాగ్రేసరుఁడు. అంతశ్శత్రుజయము పొందిన మహావీరుఁడు, ధర్మవీరుఁడు." నే నెచ్చటవ్రాసినను ప్రవరుని నుత్తమోత్తమునిగాఁ జెప్పితినే గాని మఱి యొకలాగునఁ జెప్పి యుండలేను. పెద్దనమాత్రము తనమనుచరిత్రములోఁ బైరీతిగాఁ జిత్రింపక స్వలాభముకొఱకై చేతికి వచ్చిన ట్లెల్లఁ జిత్రించె. అతఁ డట్లొనర్చిన సంగతిని గూడఁ జదువరులకుఁ దెలిపితిని. రావుగా రెవరియభిప్రాయ మేదియో తెలిసికొనఁజాలక తబ్బిబ్బై తుదకు నావిప్రోత్తముని, నేనధముని జేసినట్లు వ్రాసివేసిరి! ఆద్విజపుంగవుని నధమునిజేసినవాఁడు పెద్దనార్యుఁడు గాని నేనుగాను. చదువరులు మామావ్యాసముల శ్రద్ధతోఁ జదువుకొని రావుగారిప్రజ్ఞావిశేషమును దెలిసికొందురుగాక.

రావుగారికి నెట్లైన నన్ను నధిక్షేపించుటయే కావలెనుగాని సత్యప్రకటనము కావలసినదికాదు.

—: స్వరోచింగూర్చి :—

*స్వరోచింగూర్చి ముచ్చటించుటకుఁ బూర్వము మనరావుగారు లోకవిచిత్రధర్మోపన్యాసము నుపోద్ఘాతముగా మొదటఁ బెట్టిరి. అధర్మమును ధర్మముచేయఁ దలఁచుకొనినప్పుడెల్ల నిట్టిముగ్ధోపన్యాసముల ముందుంచి వాగాడంబరము చూపుటలో రావుగారు తమనైపుణ్యమును వెల్లడించుచు వచ్చిరి! దోషదూషితమైన స్వరోచిపాత్రమును నిర్దుష్టముచేయునెంచి ప్రథమమునఁ బాశ్చాత్యవివాహపద్ధతికిని బ్రాచ్యవివాహపద్ధతికిని గల భేదమును గూర్చి చిన్నియుపన్యాస మొకదానిని జిత్రించిరి. అదిబాగుగనే యున్నది. కాని యది యీఘట్టమునఁ బెట్టవలసిన యవసరముమాత్రము మృగ్యము. ప్రాచ్యదేశశృంగారమునకును బాశ్చాత్యదేశశృంగారమునకును మూలసూత్రములలోనే, భేద మున్న దనియుఁ బాశ్చాత్య

దేశమందు నాచరణములో నెట్టివిశ్శృంఖలస్వేచ్ఛారతియున్నను శాస్త్రీయముగా, నేకపత్నీస్వీకరణమే యంగీకృతము కాన క్రైస్తవదేశ వాఙ్మయములలో నొక నాయకునకే బహునాయిక లేకకాలమున నుండరాదనియుఁ బ్రాచ్యదేశములం దన్ననో, యేకకాలమం దొక నాయకునకుఁ బలువురు భార్యలు శాస్త్రోక్తముగా నుండవచ్చునుగాన బహుభార్యలతో నొకఁడు కాఁపురముచేయవచ్చు ననియు నీ ప్రాచ్యశృంగార రసమందలి యీపరిణయవిధానపు మూలసూత్రమును దమప్రతి వాది ముఖ్యముగా గమనింపవలసియుండు ననియు శ్రీ రావుగారు లిఖించిరి. ఇది యంతయు ననవసర ప్రసంగము. ఏమన, నే నెచ్చటను స్వారోచి బహుభార్య లతోఁ గ్రీడించుట తప్పని వ్రాయలేదు. బహుభార్యాత్వము పనికిరా దనలేదు. ఇంక శ్రీ రావుగారుచూపిన యీవాగాడంబర మంతయు నెందులకు? ఇట శ్రీ రావు గారు ప్రకటించుకొనిన పాండిత్యమంతయు జంకిస్నను* పాండిత్యమును బోలియు న్నది. అది యటు లుండనిండు. అస్మదాదులము స్వారోచియందు నెంచినదోష మతికామపరాయణత్వము కాని, బహుభార్యాత్వము కాదు.

అతనిబహుభార్యాత్వమును నిందించినవారు పెద్దనార్యునిపక్షమునుబూని యాతనినెట్లయిన సమర్థింపయత్నించినవారు. శ్రీ న్యాపతి కృష్ణారావుపంతులు బి, యే., బి, యల్., అడ్వొకేట్టుగా రీక్రిందిరీతినివ్రాసిరి.

"స్వారోచి పెక్కండ్రభార్యలను బెండ్లాడుట పెద్దనకు రుచింపలేదు. అయ్యది నీతిబాహ్యమని తోఁచెను. అట్టిది లోకమునఁ బ్రచురింపకూడదను నాశతో నీ సంభాషణనిర్మించెను."

దీనింబట్టి శ్రీ రావుగారు స్వపక్షమువారి వ్రాతలనే ఖండించు కొనిరిగాని యస్మదాదులవ్రాతల ఖండింపఁగలిగియుండలేదని తేలుచున్నది.

---

* జంకిస్నను గోల్డుస్మిత్తను నింగ్లీషుకవివరుని సభలలో నొకపాత్రము. ఈతఁడెందఱి బుట్టలోఁ బెట్టు స్వభావముకలవాఁడు. ఇతనికిఁ బాండిత్యము కాని, వేదాంతపరిచయముకాని లేకున్నను బ్రపంచముంగూర్చి మంచివేదాంతవ్యాక్యములఁ గొన్నిటిని వల్లెవేసి సంపాదించుకొని వానిని బండితులు తారసిలించినప్పుడు సందర్భములేకున్నను నొక్కటియే పాటగాఁ బాడుచుండెడివాఁడు, సందర్భరహితముగాఁ బలికిన పలుకులైనను సారవంతము లయిన వగుటచే వానినిబట్టి పండితులు జంకిస్నను విజ్ఞునిగా భావించి వాని వలలోఁ బడుచుండెడివారు.

గ్రంథస్వీకారము.

ఆంధ్రవాచస్పత్యము:—ఇది, ఆంధ్రవిద్యావాచస్పతీత్యాది బిరుదాంకితులు బ్రహ్మశ్రీ కొట్ట్రశ్యామలకామశాస్త్రిగారిచే రచియింపఁబడిన నిఘంటువు- వీరి జనకులు శుద్ధాంధ్రనిఘంటువును, లక్ష్మీనారాయణీయ మని తమనామముతోడ రచించి స్వగృహమునందు స్వకీయ ముద్రాక్షరశాలయందే ముద్రించి ప్రకటించిరి. వారిపుత్రులు వీ రుభయభాషలకుఁ గూడనుపయోగించునట్లు నూతనముగ రచియించి స్వముద్రణాలయమునందే ముద్రించి యీవాచస్పత్యమును బ్రకటించుచున్నారు. ఈకోశము ప్రతిమాసమునకు 100 పుటలచొప్పున సంచికలుగా వెలువడుచుండును.

ఆయాపదముల పర్యాయపదములఁ దెలిసికొనుటకై యెక్కడఁ జూడవలయునో యవి తెల్పఁబడియుండుట యీకోశములోని యొక విశేషము—.

ఈకోశమునకు, శ్రీమాన్ కొమాండూరి శఠకోపాచార్యులు ఎం.ఏ.బి.ఎల్. గారి యింగ్లీషుపీఠికయును శ్రీకాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారి తెనుఁగుపీఠికయును గలవు. అందితర నిఘంటువులలోనున్న పద్ధతియు నీవాచస్పత్యములోని పద్ధతియు వివరించియున్నారు.

సంపూర్ణముగా నిఘంటువు 25 సంచికలలో ముగియవచ్చును. సంపూర్ణ ప్రతివెల రు 25 లు. భాషాభిమానులు చందాదారులుగాఁజేరి, శాస్త్రిగారియుద్యమమునకుఁ దోడ్పడఁదగును. గ్రాహకులు కాఁగోరువారు, కాకినాడ సమీపము నందలి కరప(పోస్టుగలదు)గ్రామములోనున్న శ్రీశాస్త్రులువారికివ్రాయవలయును.

సీతాకళ్యాణము:—కవిభూషణ, శతావధాని గోరుగంతు అచ్యుతసూర్యనారాయణశర్మగారు రచియించిన పద్యకావ్యము, అయిదాశ్వాసములు- ఉభయభాషాపదయుతమై పలుతావుల రసోచితపదయుతవర్ణనలతో నీకవిగారికవిత యలరారుచున్నది. చూడుఁడు—

ఉ. వాలులఁబోలు మేలుజిగివాలుజడల్ నెఱిఁగొప్పు లొప్పఁగా
లీల బిగించి పయ్యెదల లేనడుముల్ బిగియించి మించి కెం
గేల నొకొళ్లొకళ్లఁ గొని కేకిసగొట్టుచుఁ బూవులీవయు
య్యాలల నూగఁ జొచ్చి రెసలారు కలారసికత్వ మేర్పడన్. 42- పుట.

మ. ఇనుఁడై కీర్తికృతేందుఁడై విబుధుఁడై యంతేగురుఖ్యాతియై
ఘనుఁడై వర్ధిత భూమిజుండయి సుధీకల్పద్రువి న్రాతచం
దనుఁడై శాత్రవరాజరాహువయి గోత్రాధృక్సభా కేతువై
యినభూధర్మముతో నవగ్రహ భయాదీతుల్ హరించున్ వెసన్.

కథ ప్రసిద్ధమైనదే: సీత భూమిలో దొరకినఁ గొని పెంచి పెద్దదానిం జేసి జనకుఁడు ధనుర్భంగము పణముగాఁ బెట్టుట, విశ్వామిత్రుని మూలమున రామలక్ష్మణులు వచ్చుట, మొదలైనదియే. కథాసందర్భమునుబట్టి యహల్యా శాపమోక్షణాదులు చేర్పఁబడినవి: సీతారాముల శోభనోత్సవముతో నిది ముగింపఁబడినది. కొన్ని యచ్చుతప్పులకు శుద్ధపత్త్రముం జేర్చినారు; తోట్రుపపాటు (పుట 21.) కూరుచొనంగ (61) మొదలగు ప్రమాదములు సవరింపఁబడలేదు. పుటల పైభాగమున నాశ్వాసములం దెల్పవలసినది. పద్యసంఖ్యకూడ నుండినఁ జదువువారికి సాయపడుచుండును. ఈ రెండు ముఖ్యవిషయములును ముద్రణసమయమున విడువఁబడినవి— ఇది, విశాఖపట్టణముజిల్లా యెలమంచిలి, క్రొత్తపేటలోఁ గవిగారియొద్ద రు. 1 వెలకు దొరకును.

విష్ణుమాయానాటకము:—ప్రాచ్యపరిశోధనాలయాంధ్ర శాఖాప్రచురణము-3 వ గ్రంథము. రాధామాధవ బిరుదమునొందిన చింతలపూఁడి(యె)యల్లనార్య ప్రణీతము. సంపాదకులు బ్ర॥ కోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ. గారు. (మద్రాసు విశ్వకళాపరిషత్తులో, ప్రాచ్యపరిశోధనాలయమునం దాంధ్రోపన్యాసకులు) కవి చింతలపూఁడియెల్లనార్యుఁడా యల్లనార్యుఁడా! పీఠికయందంతటను ఎల్లనార్యుఁడు, యెల్లనార్యుఁడునని వ్రాసి-ముఖపత్త్రములో యల్లనార్య (Yallanarya) యనియు నాశ్వాసాంత్యగద్యములలోఁగూడ యల్లనార్యయనుటలో వీరి కీభేదమును గూర్చి సందేహమున్నట్లు కనఁబడుచున్నది. పీఠికలో నావిషయము నుగ్గడింపకుండుటచేఁ బ్రమాదమేమో యనుకొనవలసియున్నది. ఎల్లనార్య నందఱు నెఱుఁగమందురేమో, కాని, శ్రీకృష్ణదేవరాయల యాస్థానములో నగరు, తగరు, వగరు, తొగరు, అను పదములను బ్రాసములందుఁగూర్చి రామాయణభారతభాగవతకథలం బద్యములుచెప్పి రాజును మెప్పించెనన్న కథ యీతనిదే యనిన నందఱుఁ దమకుఁబరిచితుఁడే యని తెలిసికొందురు. కృత్యాదిపద్యములు లేవు, నన్నయభట్టారకునివలె మొదలిడియెనేమో యని-

చ. కనుఁగొన నింద్రనీలమణికాంతి నొకప్పుడుఁ బూర్ణచంద్రచం
దనరుచి నొక్కవేళ నరుణద్యుతి కుంకుమదీప్తి నొక్కచోఁ
దనరి గుణత్రయాత్ముఁడయి తాన సమస్తమునైన దేవునిన్
వనరుహనాభుఁ బల్మఱు మనంబున భావనచేసి వెండియున్.

అని ప్రథమాశ్వాసము రెండవపద్యమును-దానితరువాతి-
"అఖిలంబు నిండి ప్రహ్లాదప్రమాణోక్తి వెలయుఁగనిలిపిన విశ్వమయత."
అను పద్యమును జూడఁ దోఁచును.

ఇక్కవికి రాధామాధవకవియను బిరుదు గలదు. అది రాధామాధవమను కావ్యమును రచించుటచే వచ్చినది. ఈరెండును గాక యీయెల్లయకవి తారక బ్రహ్మరాజ మను నొక గ్రంథమును రచియించెను. ఈతనికవిత్వము బహు సరస మైనది. మచ్చుచూడుఁడు.

చ. పరమమునీంద్ర యోగిభువనపాత్రచరిత్ర మృకండుపుత్ర నీ
గురుపరమార్థబోధమునకున్ మదిఁగోల్పక బ్రహ్మదానహం
కరణ పరాయణత్వమునఁ గానక నన్ను నధఃకరించి దు
ష్కరతరపీడ చేసెఁ ద్రిజగంబుల కంచుఁ దలంకనేటికిన్. 3-255

మ. మదగర్వంబును యౌవనోదయము రమ్యత్వంబు మాధుర్యమున్
మృదులాలాపదరస్మితాంశుకలనాస్మేరాననాబ్జంబు నెం
పొదవన్ మన్మథరాజ్యలక్ష్మిక్రియ నేత్రోత్సాహసంపత్కళా
సదనంబై విలసిల్లె నాకపటభాషాదేవి లీలాగతిన్. 3-291

మ. గతకుష్ఠఘ్నులు సంగవర్జితులు రాగద్వేషదూరుల్ మహా
మతు లాత్మీయతపోధిదైవముగ సన్మానించి నిన్నాత్మసం
స్థితుఁగావించి భజించి మోక్షపదముం జేకొండ్రుగా కిట్లు దు
ర్గతికి న్నాకెటులబ్బు నాతరమె నీసర్వంబెఱుంగన్ హరీ. ౫-146

అందందుఁ బురాణములలోఁ గల విష్ణుమాయ లన్నియుఁ జేర్చి యీగ్రంథమును రచించినాఁడు. ఇట్టి విష్ణుమాయావిలాసములు పెక్కులు గలవు-కంకంటి పాపరాజు "విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాన నిర్మాణధురీణుఁ" డని కలదు. కంకంటివారిలో నింకొకఁడు ద్విపదలో రచియించియున్నాఁడు. అది బహుకాల ముక్రిందట నచ్చుపడినది. ఎక్కడనో గాని దొరకదు. చెన్నపురిలోఁ గొందఱి యొద్దఁ గలదు. రోసనూరి వేంకటకవి, ఎఱగుడిపాటి వేంకటకవులు కూడఁ బద్యకా

వ్యములుగ రచించిరి. నాటకమనుట, నిది మాయానాటక మని వాడుక మాటగా నున్నది. ఈగ్రంథమునకుఁ బ్రకాశకులు విపులమగు పీఠికను వ్రాసియున్నారు. అందనేక విషయములు తెలియవచ్చును. దీనివెల రు. 2 లు. మద్రాసు యూనివర్సిటీ ఆఫీసులో దొరకును.

శ్రీకృష్ణరాయబారము:—కళాప్రచారక సమితివారు బరంపురములోఁ బ్రకటించుచున్న గ్రంథములలోనిది. సంజయరాయబారమును గొంతకాలముక్రిందటఁ బ్రకటించిరి. ఇది శ్రీకృష్ణరాయబారము. కృతికర్త బ్ర॥ దేవరాజు వేంకట కృష్ణరావుగారు, బహువిధముల భారతము నామూలాగ్రముగాఁ బరిశీలించి యీ రెండు రాయబారములను గళాసమితికిఁ గళఁ దెచ్చుటకై రచియించిరి. శ్రీకృష్ణుఁడు నడపిన రాయబారమును దుర్యోధనాదుల కుచేష్టలును జక్కఁగ వివరించినారు. భారతములోని సారములే యీరెండు రాయబారములును—అట్టివానిని మనోహరమైన శైలిలో నిరుపమమయిన రీతిని కృష్ణరావు పంతులుగారు రచించుట శ్లాఘ్యము. వీరివలె నిక్కాలమున నిట్టిశైలిని గద్యరచనము గావించినవా రరుదు.

కౌరవపాండవుల దాయభాగనిర్ణయవివాదము నిందు రెండు తెఱఁగుల నెత్తికొని విమర్శించిరి.

దుర్యోధనుఁడు చెప్పినమాటలలోఁ బాండవులు గాలికి ధూలికి బుట్టిరని, మాతండ్రియే సింహాసనమునఁ గూర్చుండెను, పిన్నతండ్రి దేశములుగొట్టి తెచ్చువాఁడు. సింహాసనముమీఁదనున్నవాఁడు రాజుగాని కన్నుకలిగి నలుదెన్నులు తిరుగుచుఁ బ్రజలకుఁ దలలోనాలుకయైన......మాత్రమునఁ బాండునకు రాజ్యమున స్వత్వమెక్కడ......తండ్రికే లేనియధికారము కొమరుల కెటులభించును. ఇద్దఱు రాజులుండుటకాని...పంచికొని తినుటకాని సంప్రదాయముకాదె- అను మాటలకుఁ గృష్ణుఁడుచెప్పిన సమాధానము బహునిపుణముగా నున్నది. గ్రంథవిస్తరభయమున విరమించెదము.

తొమ్మిది ప్రకరణములును, (అంతర్భాగములతోఁ గూడ) పరిశిష్టము, ఉపసంహారమును గూడి (డెమ్మీ) 200 పుటలు గలది. 1937 సంవత్సరము బి. ఎ. పరీక్షకు మద్రాసు విశ్వవిద్యాలయమువారు దీని నొక పాఠ్యగ్రంథముగా నిర్ణయించిరి. వెల రు 1.

శ్రీరామవిజయము:—గ్రంథకర్త బ్ర॥ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారిసోదరులును జిరకాలము (34సం) పిఠాపురము మహారాజావారి (కాకినాడ) కాలేజీలో సంస్కృతపండితులునగు బ్రహ్మశ్రీ సుబ్బయ్యశాస్త్రిగారు. వీరు సంస్కృతపండితులు వైయాకరణులు, కీ. శే. శ్రీ పరవస్తు రంగాచార్యులు వారి శిష్యులు. వీరింతకుమున్న-ఆంధ్రమున నుపన్యసించుటయుఁ బత్రికలలో వ్యాసములు వ్రాయుటయేఁ గాని గ్రంథరచనకుఁ గడంగియుండలేదు. బహుభాషలలో, కావ్య నాటక పురాణాది రూపములఁ గల పెక్కు రామాయణగాథలను బరిశీలించి శ్రీమద్రామాయణమును మూలగ్రంథముగాఁ గొని యీయపూర్వరామాయణమును గద్యముగా రచియించుచున్నారు. శ్రీమద్రామాయణములో వాల్మీకి చెప్పక విడిచినగాథల నితరరామాయణములనుండి గ్రహించి సందర్భానుసారముగాఁ జేర్చిరి. అతఁడు సూచించి విడినచివిషయముల విరివిగా నింపు సమకూర్చిరి.

శాస్త్రులుగారు, తమ శ్రీరామాయణము నెనిమిదికాండములుగా విభజించిరి. అం దిది పూర్వకాండము. ఈ పూర్వకాండములో దిలీపచరిత్రము మొదలు దశరథుఁడు పుత్రకామేష్టి చేయువఱకుఁ గలదు. ఎనిమిదవది యుత్తరకాండమఁట-అందుఁ బ్రస్తుత ముత్తరకాండ మని పేర్కొనఁబడుచున్న దానిలోని కథ గాదఁట. కుశలవచరిత్రముతోఁ బ్రారంభింపఁబడి నలచరిత్రముతో ముగియునఁట-వీరీరామకథను వ్రాయుటకుఁ గలకారణము "నాయూహ" యను మొదటి పీఠికలో—

"ఈదినమణి సంతతి సంభవు లగుబాలుర పరాక్రమక్రమములు సురాసుర వీరులను గూడ బెగడొందఁ జేయుచున్నవి. అట్టి పురుషసింహుల యుదార జీవితములతోడను, అంతటి సతీలలామల పుణ్యచరితములతోడను, అట్టి బాలవీరుల మనోహరోపాఖ్యానములతోడను, విరాజిల్లుచున్న భాస్కరాన్వవాయచరిత్రములఁ జనువువారి జిహ్వయే రసాభిజ్ఞ యగు రసన. వాని నాకర్ణించు శ్రవణములే నాదకళోపాసకము లగు శ్రుతిపుటములు.

"సూర్యవంశ మింతటి మహిమాఢ్యము కావుననే శ్రీహరి యితరరాజన్యకులముల విడిచి, ఈభానుగోత్రమున మానవుఁడుగా జనింపఁ గుతూహలి యయ్యెను. శబ్దార్థసార వేది యగు కాళిదాసకవీంద్రుఁడును, అనేక దివ్యావతార చరితము లున్నను జేకొనక ఈసూర్యవంశ్య సార్వభౌముల జీవితములనే తనప్రథమ కావ్యమగు రఘువంశమున ఘనముగా వర్ణించి, నిజకావ్యకల్పకముయొక్క యను

పమాన భావసుమసౌరభములఁ గవితోద్యానవీథులఁ బ్రసరింపఁజేసి విబుధానందమును సమకూర్చియున్నవాఁడు.

"కావున నట్టియమూల్యగుణశోభితమగు సూర్యవంశ్య చరిత్రమౌక్తికహారమును ఆంధ్రసరస్వతీమాతృకంఠమున సమర్పింపఁ గుతూహలుఁడనయి యీ తెనుఁగు కబ్బమును సమకూర్చితిని" అని తెల్పిరి.

శాస్త్రిగారి గద్యశైలికిని పైరుచిరవాక్యములనే యుదాహరణముగా గ్రహింపవచ్చును.

వీ రీయుత్తమరామాయణమునందలి పూర్వకాండమును వారి ప్రియమిత్రములగు దివాన్‌బహద్దరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయఁడుగారి కంకితము గావించిరి. విజయదశమినాఁ డాకృతిసమర్పణోత్సవము కాకినాడలోఁ గడు రమ్యముగ జరిగినది.

ఈభాగము పదునెనిమిది యధ్యాయములు, నూటముప్పదియాఱు పుటలలో నిమిడినయది. పుస్తకము ముద్రణాది సర్వవిషయములలోను సుందరముగా నున్నది. వెల రు 0-12-0.

వేయి స్తంభాలగుడిశాసనము.

ఈగ్రంథము పూలతోఁట గ్రంథమాలా ప్రచురణములలో రెండవది. శాసనమును జరిత్రాంశములానువాదసహితముగాఁ బరిష్కరించి శ్రీ విద్వాన్ అప్పన్న శాస్త్రిగా రాంధ్రలోకమునకు సమర్పించిరి. ఆంధ్రచరిత్రపరిశోధనమున కాంగ్లభాషాభ్యసనమె ముఖ్యము గాదు. ఆంధ్రసంస్కృతభాషల రెండింటియందును బాండిత్య ముండినఁ గాని యట్టిపరిశోధనము వన్నెకెక్కదు. శ్రీ శాస్త్రిగారి యాంధ్రసంస్కృతపాండితి కాంగ్లభాషాజ్ఞానము తోడ్పడి బంగారమునకుఁ బరిమళ మబ్బినట్లు వారిపరిశోధనకు వన్నె తెచ్చినది.

ఈశాసనము సాధారణముగాఁ జరిత్రకారుల 'కనుమకొండశాసన' మను పేరుననే యిదివఱకుఁ దెలియును. కొంతకాలము కాకతీయులకు రాజధాని గా నుండి యీనగరము మహోన్నతస్థితిని గాంచెను. తన్నగరస్థితమైన వేయిస్తంభాలగుడియం దీశాసనముండు టంచుటచే శాస్త్రులవా రీశాసనమునకు వేయి స్తంభాలగుడిశాసన మని గంభీరనామ మొసంగిరి.

త్రిలింగసామ్రాజ్యస్థాపకుఁ డగు కాకతిప్రోలరాజుకుమారుఁడైన రుద్రదేవుని పరాక్రమాతిశయములను వర్ణించుచు నచింతేంద్ర వరుఁ డను కవి దీనిని లిఖించెను.

ఈరుద్రదేవుఁడు క్రీ. శ. 1158-1195 సంవత్సరమువఱకు త్రిలింగసామ్రాజ్యమును బరిపాలించి, వైరివీరనికాయమును సంహరించి,బల దర్ప శౌర్యములతో సామ్రాజ్య మేలిన మేదినీధవుఁడు. శాస్త్రిగారు శాసనమూలమును, శ్లోకముల కర్థమును, తాత్పర్యమును, శాసనమునం దుదాహరింపఁబడిన చారిత్రకస్థలములయొక్కయుఁ బురుషులయొక్కయు సంగ్రహచరిత్రము నిచ్చి, శాసనకవి యైనయచింతేంద్రవరుని కవితాచాతుర్యము, నాంధ్రలోకమునకు వెల్లడించిరి.

౧. నూటకొన్మిదియవపుటలో 'రాజ్యం ప్రాజ్యం లవణజలధే' అనుశ్లోకములోని 'ప్రాజ్యం' అనుపదము 'ప్రాచ్యాం' అని యుండిన, బాగుగా నుండు నని వారు సెలవిచ్చిరి. కాని పూర్వశాసనములలోను, ఆంధ్రసంస్కృతకావ్యములందును నీప్రాజ్యశబ్దము బహుస్థలములలో విశేషణముగాఁ బ్రయోగింపఁబడినది. అది యుచితముగానే యున్నది. చూడుఁడు:—

(1) జగదేకప్రాజ్యసామ్రాజ్య-కాశీఖండము, తృతీయాశ్వాసము ప. 246.

(2) ప్రాజ్యలక్ష్మీం ముదావహాత్ J. A. H. R. S. Vol. V. P. 43.

(3) 'ప్రతిదినపరివృద్ధప్రాజ్యరాజ్యోవిభాతి' Epi-Ind.Vol. III.P.86.

(4) 'ప్రాప్తైశ్వర్యంప్రాజ్యవిక్రమః' కుమారసంభవము.Conts. II. V. 18.

౨. తొంబదియేడవపుటలోని 'కందూరోదయచోడవంశవిలసత్' అను శ్లోకములోని 'కందూరోదయ'అను పదసంధి తప్పనియు, లేఖకప్రమాద మనియు శాస్త్రిగారు తలఁచిరి. కాని ప్రాచీనశాసనములలో 'ఊరు' పదము 'ఊర' యని, అకారాంతముగా నున్నది కాని ఉకారాంతము గాదు. కావున- ఆపదవిభాగము 'కందూర + ఉదయ'యనియేచేసికొనవలయును. ఇది లేఖకప్రమాదము మాత్రము కాదు. ఊరపదమే ఊరయ్యెను. కొన్నియుదాహరణము లిత్తుము. 'ఊర' అంతములుగ నుండెడి ప్రాచీనగ్రామనామము లెన్నియో గలవు.

నెం. 1202	మహాకందూర	Epi-Ind. Vol. X. Luder's Lists.
,, 1209	నడతూర	
,, 1213	తురులూర	
,, 1295	కూడూర	

'ప్రాలూరగ్రామే' J. A. H. R. S. Vol. I. P. 92.

శాసనలేఖకుఁ డైన అచింతేంద్రకవి తనపాండిత్యమును, అసర్గళకవితాధోరణియుఁ జూపుచు శాసన మంతయు వివిధవృత్తములతో, నుత్ప్రేక్షాలంకార

ములతోను బూర్తి గావించెను. గ్రంథమునందు మూఁడు దేశపటములును, బదు
నాల్గు చిత్రపటములునుముద్రింపఁబడియెనుగాని, శాసనఫలకమునుమాత్రమువదలి
వేసినారు. ఆంధ్ర భాషలో శాసనమును బుస్తకరూపకముగాఁ బ్రకటించుట కిది
రెండవతడవ. శాసనపటము లేకపోవుట యీగ్రంథమునకుఁ గలగొప్ప కొఱంత.

గ్రంథనిబంధనము సులభసాధ్యము గాదు. శాస్త్రిగారు విశేషశ్రమ కోర్చి
కాకతీయ చరిత్రాంశమునకు ముఖ్యమయిన శాసనమును బుస్తకరూపమున వ్రాసి
యాంధ్రలోకమున కొసఁగుటచే వా రాంధ్రుల కృతజ్ఞతకు సర్వదా పాత్రులు.

గ్రంథప్రకాశకులు, పూలతోఁటగ్రంథమాల, హనుమకొండ, నైజాం.
వెల రెండురూపాయలు. కుందూరి ఈశ్వరదత్తు.

కవి, కవిత.

—గు. జాషువాకవిగారు—వినుకొండ—

గీ. సందిటకురాని వృద్ధభూషణము లెన్నొ, తనువునఁ దగిల్చి కావ్యసుందరిని దిద్ది
బరువుమోయించితత్త్వంబుమఱచిపోవు, కవియెఱుంగఁడువ్యంగ్యవాగ్గర్భమహిమ.
గీ. పొదుగుబరువునవలనల్లఁబదములిడుచుఁ, గదలిచనుదెంచుజన్నంపుమొదవునట్లు
విపులరసభావభరితగంభీరగమన, మమరి చూపట్టవలయుఁ గబ్బములకునరు.
మ. అసమానంబుగ, ద్వ్యర్థికావ్యరచనావ్యాయామముం జేసి, "స
ర్కసు డేరా" బిగియించి సూరకవి, యాకాశంబునం బల్లటీల్
"బసికీ" ల్గొట్టియుఁ గావ్యతత్త్వమును జూపంగోరి గ్రంథాంతర
ప్రసేవంబుల్ వెలయింపఁడే ? నవరసప్రాధాన్యధన్యోక్తులన్.
సీ. గీర్వాణకవులు ద్రాక్షిపకావ్యపథముల నొడలు చెమ్మటలూర నడువవలయు
మనకవిత్రయము పెట్టినకావ్యభిక్షకుఁ బలుమాఱు దోయిలింపంగవలయు
నన్యదేశీయకావ్యాంబుధుల్ మథియించి గుణరత్నముల నేఱికొనఁగవలయు
నధునాతనకవీంద్రు లల్లుకబ్బములతాలింపుసొంపుల నాకళింపవలయుఁ
దెలుఁగుసాహిత్యసుందరీదేహవల్లి, కెరవుసొమ్ముల సొగసు రానీక హృదయ
మెఱిఁగి మధురంపునడకలుగఱపవలయు, నది కవిత్వంబతండుశారదకుఁగురుఁడు.

ప్రకాశవర్షకృత*

రసార్ణవాలఙ్కారము.

ప్రథమపరిచ్ఛేదము—'దోషప్రమోషము.'

పద,వాక్య,వాక్యార్థ దోషములు.	1. పదే వాక్యేఽథ వాక్యార్థే దోషవర్గస్త్వయం త్రిధా క్రమశః పూర్వథజ్జ్ఞాత్వా తు తత్ప్రపఞ్చః [ప్రకీర్త్యతే].
చతుర్దశపదదోషములు.	2. [అసాధుచా] నిబద్ధం చ కష్టం క్లిష్ట మనర్థకమ్ అపుష్టార్థం చ గూఢార్థ మప్రతీతం ససంశయమ్.
	3. నేయార్థ మసమర్థం చ యచ్చ తత్రాప్రయోజకమ్ దో • • మమితి స్పష్టం పదదోషా శ్చతుర్దశ.
అసాధువు. అనిబద్ధము.	4. శబ్దశాస్త్రవిరుద్ధం య త్త దసాధు నిగద్యతే న ప్రయుక్తం[కృతీన్?కవీన్]ద్వై]ర్యదనిబద్ధంతదుచ్యతే.
కష్టము. క్లిష్టము.	5. ప్ర • • చ్చార్యవర్ణైస్తు కష్టం శ్రవణదుర్భగమ్ పారమ్పర్యేణ చార్థస్య సూచకం క్లిష్ట ముచ్యతే.
అనర్థకము. అపుష్టార్థము.	6. పాదపూరణమాత్రం య త్తచ్చ • • దనర్థకమ్ వాచ్యతుచ్ఛతయా క్లిష్ట మపుష్టార్థం మనీషిభిః.
గూఢోక్తి. అప్రతీతము.	7. అప్రసిద్ధార్థసమ్బద్ధం గూఢోక్తి రభిధీయతే శాస్త్రస్ • • • యుక్తంయు దప్రతీతం తదుచ్యతే.
ససంశయము. నేయార్థము.	8. యత్రార్థాన్తరసమ్బంధ స్తద్వ దన్తి ససంశయమ్ స్వయంకల్పితసఙ్కేతం నేయార్థ [మభిధీయతే].
అసమర్థము. అప్రయోజకము.	9. అసమర్థంతు యు ద్బద్ధం రూఢివర్త్మవ్యతిక్రమాత్ వివక్షితప్రమేయస్య నోపకా ర్యప్రయోజకమ్.
దేశ్యము. గ్రామ్యము:[అసభ్యము, అమంగళము, ఘృణాకరము.]	10. దేశ్య • థవా[?]యన్న్యస్తం దేశరూఢిగతం పదమ్ అస భ్యామఙ్గలం గ్రామ్యం తథా యచ్చ ఘృణాకరమ్.

* ప్రకాశవర్షునివృత్తాంతమును, రసార్ణవాలంకారసమాలోచనమును గాలాంతరమునఁ బీఠికారూపమున నొసంగఁబడును. •ఈచుక్కలున్నచోట నెన్నిచుక్కలున్న నన్ని యక్షరములు లేవనియర్థము. [యా. వే. పీ. రా. సంపాదకుఁడు.]

11. సాక్షాత్తత్ స్మృతిహేతుత్వా త్త్రివిధా • • • భవేత్

చతుర్దశవాక్య దోషములు. శబ్దహీనం క్రమభ్రష్టం విసన్ధి పునరుక్తిమత్.

12. వ్యాకీర్ణం భిన్నవృత్తం చ సంకీర్ణంగర్భితం తథా
విభిన్నలిఙ్గవచనే ఖఞ్జం న్యూనాధికం భవేత్.

13. శ్లేషాదిగుణహీనం చ వాక్యదోషా శ్చతుర్దశ

శబ్దహీనము. భిన్నభాషాపదావిద్ధం శబ్దహీనం [ప్ర] కీర్తితమ్.

క్రమభ్రష్టము. 14. శబ్దార్థవ్యుత్క్రమో యత్ర క్రమభ్రష్టం తదిష్యతే

విసంధి. విరుద్ధసన్ధి నిస్సన్ధి విసన్ధీతి నిగద్యతే.

పునరుక్తి. 15. తాదృక్పదపదార్థానాం నిబన్ధే పునరుక్తిమత్

వ్యాకీర్ణము. అనేకపదసన్తానవ్యాహతస్మృతిభిః పదైః.

16. యోజనా యత్ర తద్వాక్యం వ్యాకీర్ణ మభిధీయతే

భిన్నవృత్తము.[వర్ణ భ్రంశము; యతి భ్రంశము.] ఛన్దోలక్షణహీనం తు భిన్నవృత్తం విదు ర్బుధాః.

17. త ద్వర్ణ యతి భేదేన ద్విధా తద్ జ్ఞై రుదాహృతమ్

సంకీర్ణము. వాక్యాన్తరపదోన్మిశ్రం [య] త్తత్సఙ్కీర్ణ మిష్యతే

గర్భితము. 18. వాక్యాన్తరసగర్భం య త్త ద్వాక్యం గర్భితం విదుః.

భిన్నలింగము. భిన్నలిఙ్గ మలిఙ్గత్వా దుపమానోపమేయయోః

19. యస్మిన్ వచనవైషమ్య ముపమానోపమేయయోః

భిన్నవచనము. తద్భిన్నవచనం నామ నిబధ్నన్తి న [హి?] సాధవః.

ఖంజము. 20. క్రియావిరహితం వాక్యం ఖఞ్జ మి త్యభిధీయతే

న్యూనోపమ. జ్ఞేయం న్యూనోపమం న్యూనై రుపమాయా విశేషణైః.

అధికోపమ. 21. విశేషణాధికౌపమ్యం విజ్ఞేయ మధికోపమమ్

[శ్లేషాదిగుణహీనము?]

గుణత్రయము. శబ్దార్థోభయభేదేన విప్రథన్తే త్రిధా గుణాః.

దోషత్రయము. 22. [తద్వ] త్పర్యయతో దోషా స్త్రిధా వాక్యే వ్యవస్థితాః

శబ్దగుణములు:- శ్లేష, సమత, సుకుమారత. తత్ర శబ్దగుణాః శ్లేష స్సమతా సుకుమారతా.

అర్థగుణములు. 23. అర్థవ్యక్తిః ప్రసాద శ్చ కాన్తి రి త్యర్థసంశ్రయాః

ఉభయగుణములు. ఓజో మాధుర్య మౌదార్యం సమాధిశ్చోభయాత్మకాః.

శ్లేషవిపర్యయము. 24. తత్ర త చ్ఛిథిలం వాక్యం భవేత్ శ్లేషవిపర్యయః
సామ్యవిపర్యయము. విషమం తు తదిచ్ఛన్తి యత్ర సామ్యవిపర్యయః.
సౌకుమార్యవిపర్యయము. 25. తత్కఠోరం భవే ద్యత్ర సౌకుమార్యవిపర్యయః
అర్థవ్యక్తివిపర్యయము. సన్తః శం [సన్తి] నేయార్థ మర్థవ్యక్తివిపర్యయః.
ప్రసాదవిపర్యయము. 26. అప్రసన్నం తదే వాహు ర్యః ప్రసాదవిపర్యయః
కాంతివిపర్యయము. అవ్యుత్పన్నం తమి త్యాహు ర్యత్ర కాన్తివిపర్యయః.
ప్రౌఢివిపర్యయము. 27. • • శ్శబ్దార్థయోః ప్రౌఢి రప్రౌఢి స్తు ద్విపర్యయః
మాధుర్యవిపర్యయము. రూఢిభఙ్గా దనిర్వ్యూఢం మాధుర్యస్యావిపర్యయః.
ఔదార్యవిపర్యయము. 28. నిరలఙ్కారమ్[ఇత్యా]హు రౌదార్యస్య విపర్యయః
నిస్సమాధి. ఋజుమార్గ ఇతి జ్ఞేయో నిస్సమాధి ర్గిరాం క్రమః.
వాక్యార్థదోషములు పదునాఱు:— 29. అపార్థం వ్యర్థ మేకార్థం ససంశయ మపక్రమమ్
ఖిన్నం చైవాతిమాత్రం చ విరసం పరుషం తథా.
30. హీనౌపమ్యాధికౌపమ్యే తథా విసదృశోపమమ్
అప్రసిద్ధోపమం చైవ నిరలఙ్కార మేవచ.
31. అశ్లీలం చ విరుద్ధం చ వాక్యార్థే షోడశ స్మృతాః
అపార్థము. సముదాయార్థశూన్యం [యత్తద]పార్థం ప్రచక్షతే.
వ్యర్థము. 32. యదప్రయోజనం యచ్చ గతార్థం వ్యర్థ మేవచ
ఏకార్థము. ఉక్తాభిన్నార్థ మేకార్థం వ్యాహరన్తి విశారదాః.
ససంశయము. 33. ససంశయం తు యత్ప్రాహు ర్యత్రార్థస్య న నిశ్చయః
అపక్రమము. అపక్రమం తు తద్యత్ర పౌర్వాపర్యవిపర్యయః.
ఖిన్నము. 34. జాత్యాద్యుక్తా • • • థం ఖిన్న మి త్యభిధీయతే
అతిమాత్రము. లోకాతీత ఇవార్థో యః సోఽతిమాత్ర ఇహేష్యతే.
విరసము. 35. అప్రాకృతరసం జ్ఞేయం విరసం [రస]కోవిదైః
పరుషము. అతికౄర స్తు వాక్యార్థః పరుషో విదుషాం మతః.
హీనోపమ. 36. హీనం యత్రోపమానం స్యాత్సోఽర్థో హీనోపమః స్మృతః
అధికోపమ. [యత్రో]పమాన మధికం తద్ జ్ఞేయ మధికోపమమ్.
విసదృశోపమ. 37. అతుల్య ముపమానం చే ద్భవే ద్విసదృశోపమమ్
అప్రసిద్ధోపమ. అప్రసిద్ధోపమానం చే ద[ప్ర]సిద్ధోపమం తు తత్.

నిరలంకారము.	38. నిరలఙ్కార మిత్యాహు రలఙ్కారవివర్జితమ్.
అశ్లీలము.	యదసభ్యార్థసమ్బద్ధం తదశ్లీల ముదాహృతమ్.
విరుద్ధము:-	39. ప్ర[త్యక్ష ?] వ్యాహతమ్ వస్తు విరుద్ధ మభిధీయతే
మూఁడువిధములు.	ప్రత్యక్షాది ప్రభేదేన త్రిధా శాస్త్రవిదో విదుః.
ప్రత్యక్షవిరుద్ధము.	40. ప్రత్యక్షవ్యాహతం దేశకాలలోకవిరోధకృత్
అనుమానవిరుద్ధము.	యుక్త్యౌచిత్య ప్రతిజ్ఞానాం విరోధ స్త్వనుమానభూః.
ఆగమవిరుద్ధము.	41. ధర్మార్థకామశాస్త్రాణాం విరోధ స్త్వాగమోద్భవః
త్రివిధమగుప్రత్యక్ష విరుద్ధము.	ఏవం త్రయ మపి త్రిత్వాన్ నవతాం ప్రతిపద్యతే.
దేశవిరుద్ధము.	42. తత్ర దేశవిరుద్ధం త ద్యత్ర్ ♦ ♦ ♦ న యద్భవేత్
లోకవిరుద్ధము.	తచ్చ లోకవిరుద్ధం య త్సర్వలోకై రసమ్మతమ్.
[కాలవిరుద్ధము?]	
అనుమానవిరుద్ధము:-	43. తత్తు యుక్తివిరుద్ధం స్యా దవిచారేణ [యత్కృతమ్]
యుక్తివిరుద్ధము.	తదౌచిత్యవిరుద్ధం స్యాత్ పాత్రే యద్య[భ?]నో ♦♦
ఔచిత్యవిరుద్ధము.	
ప్రతిజ్ఞావిరుద్ధము.	44. తత్ప్రతిజ్ఞావిరుద్ధం స్యాత్ ప్రతిజ్ఞా యేన బాధ్యతే
ధర్మశాస్త్రవిరుద్ధము.	ధర్మశాస్త్రవిరుద్ధం యద్ జ్ఞేయం ధర్మవిరోధి తత్.
అర్థశాస్త్రవిరుద్ధము.	45. అర్థశాస్త్రవిరుద్ధం తద్ జ్ఞేయం నీతిబహిష్కృతమ్
కామశాస్త్రవిరుద్ధము.	కామశాస్త్రకళాశాస్త్రవిరుద్ధం య న్నిబధ్యతే.
	కామశాస్త్రవిరోధీతి తత్సర్వ మభిధీయతే.

ఇతి రసార్ణవాలఙ్కారే దోషప్రమోషో నామ

ప్రథమః పరిచ్ఛేదః.

గురుఁడు మంచమునందుఁ గూరుచున్నాఁ డన నల్ల యౌపశ్లేషికాధికరణ
మగు బ్రాహ్మణుఁడు గావ్యమునందుఁ గుశలుఁడౌ నన నిది వైషయికాధికరణ
మగును ఘోషము గంగ యం దన సామీపికాధికరణ మగు నవల నింక
నదె మొదలిపదము తుదియక్షరమ్ములోఁ బెఱనుడి మొదలియక్షరము గదియ
నదికించిన సమాస మండ్రు కోవిదు లందు నంధ్రభాషకుఁ జెల్లు నవియు వినుఁడు
తత్పురుషము కర్మధారయమును బహువ్రీహి ద్విగువు ద్వంద్వవిధము నవ్య
యీభావ మనఁ దగి యిత్తెఱఁగుల నమరు సమాసము లవియె యరయ
వింతమీఱఁగఁ బంచవింశతివిధములఁ బరఁగును దెలిపెద వరుస మీఱ
రహిగ నుత్తరపదార్థ ప్రధానం బయి తత్పురుషం బది తనరుచుండు
ననువొందు నన్యపదార్థ ప్రధానమై యొప్పు బహువ్రీహి యెసఁగుచుండు
నమరంగ నుభయపదార్థప్రధానమై ద్వంద్వసమాసంబు వఱలుచుండు
నరయంగఁ బూర్వపదార్థప్రధానమై యవ్యయీభావ మొప్పుచునుండు
వయిమెయి యమగుమెయి యన నివి ప్రథమాతత్పురుషమయి మలయుచుండు
దట్టిమోపరి కొండతాల్పరి యన ద్వితీయాతత్పురుషమయి యలరుచుండుఁ
జేయీఁతయన దొంగచిల్లర యనఁ గత్తిసఱకునాఁ బలుగంటినాఁగ గోటి
జీర యనఁగ రాచపోరునా నివి తృతీయాతత్పురుషమయి యమరుచుండు
వలపుటిలక మనఁ దలుపుపలక యన గడియమ్రా నన మంచుకాటుక యనఁ
దేలుమందనఁ బాముమూలిక యనఁ జతుర్థీతత్పురుషమయి తేజరిల్లు
మోమోట మనఁగను బాముబీ తనఁగ నెత్తుకుకళ యనఁగఁ గిత్తుబము మనఁగ
ఖ్యాతి నన్నియుఁ బంచమీతత్పురుషనామమున వెలయుచునుండు ననువుమీఱ
దొరకీవి యడవిజోదులు రాచకొమరుండు కందోయి పూఁదావి కల్వదండ
పగడాలగని యుంపగము లనంగ షష్ఠీతత్పురుషమయి చెలువుగాంచుఁ
దగ మఱి షష్ఠ్యర్థతత్పురుషములకుఁ గర్మధారయములఁ గన్గొనంగ
నలవిశేష్యపుఁబద మాల్యము కారమ్ముకుఁ బునాదేశ మంతటను వచ్చు
హల్లుపై నుండిన నచ్చుపైనున్నఁ బుటాదేశ మమరు నెట్లనిన వినుఁడు
వాదపుఁబంతంబు జూదపునవ్వ సున్నపుకంగు సున్నపుక్రం గనంగ
ముత్తెపుంబాపట ముత్తెపాప టన నెయ్యపుటాదరమ్ము మోదపుటలుక నన
వేలుపుటింతి నా వేల్పుటా వన నందలపుటను నన నిట్లు లక్ష్యము లగు
నికఁ బుటాదేశ మొక్కెడ లేకుదంతాల మిన్నేఱు మొగమంద మన్నయట్లు

రూఢి షష్ఠీతత్పురుషములం దుత్వ మంత్యమునందుఁ గల్గు పదములపైని
గలిగిన కచటతపలకు జశ్త్వము వికల్పముగ నొక్కొకచోట వచ్చు వినుఁడు
పువుఁబాళె నాఁగను బుప్పఁబాళె యనఁ బువ్వుంబాళె యనఁ ద్రివిధంబులఁ దగె
ములుఁగొన పలుదీపుఁ ముకుఁజెఱమలు రేఁగుఁబండ్లన నిట్టులఁ బరఁగు మఱియు
షష్ఠ్యర్థతత్పురుషమునందుఁ గొన్నిపేళ్లకు జశ్త్వ మది వికల్పగతి రాదు
పాముకోఱ యనంగ వేముటీ పనఁ బలుకుపురు తీరనఁగ ముక్కుచెమట యనఁ
జను, కను, నా నిట్టి శబ్దములతుదల నెఱసున్న దగు నూఁద నెగడుఁ దేల
నఱసున్నలైన యుండు నరయంగఁ బైని హలాదులసంధి సేయఁ గనెడిలఱి
షష్ఠ్యర్థతత్పురుషను జనుంగవ యనఁ జన్నుంగవ యనగఁ జనుఁగవ యనఁ
గన్నుంగవ యనంగఁ గన్నుఁగవ యనంగఁ గనుఁగవ యనఁగ నీకరణి మఱియు
నీరెండుశబ్దము లేకాక్షరములైనఁ బయినుకారము పొల్లయయి తనరును
సున్నగా దెటువలె శోధించిచూచిన నవల హల్లుల జశ్త్వ మగును సంధి
ఘటియింపఁ జగ్గవ కగ్గవ యనఁదగు దీనికి బిందుయతి యిడఁ జెల్ల
దేకాక్షరముల కొక్కెడఁజెల్లు నీరెంట రెండక్షరమ్ముల నుం*డలయతి
యవల జక్కవకవ యనఁదగునట్టి త్ర్యక్షరములకవకు జశ్త్వంబు చెల్ల
దదిదంతము లయినపదములు గొన్నింటి జాడ లెఱింగింతు సరవి వినుఁడు
మొలకట్టు వలచూపు తలపొక్కు తలతిమ్మిరి యనుపేళ్లకు జశ్త్వరీతి చొరదు
మడిచాలు పులికూన కుడిప్రక్క సిరితెల్వి యనుపదముల జశ్త్వ మమర దింక
మును సంస్కృతము లయ్యుఁ దెనుఁగు లౌ నొకకొన్నిశబ్దము లౌ వానిజాడ లెల్లఁ
గనిపింతుఁ బనసపం డనఁ గుండలోపల ననఁ గందపుంప నా నలరు నింకఁ
గనుఁగొన షష్ఠ్యర్థమున నుకారాంతశబ్దములపై నచ్చున్నఁ దగు నకార
మధిపునానతి యన నభవునాజ్ఞ యనంగఁగూఁతునోడ మెనాఁగఁగొఱలుమఱియుఁ
దెనుఁగుటక్కర మొక్కటునిచి యాదిని బయి సంస్కృతపదము లుంచఁగ సమాస
మగును నా, నీ, తన, యనునుడితో దుత్వ మబ్బును బోవు షష్ఠ్యర్థమందు
మఱియు నీ, నా, యను మాటలరెంట సమాసమౌ ద్విత్వ మమరదు వినుఁడు
నావచోవైఖరి నీవిభవస్ఫూర్తి తనకళాసంపత్తి యనఁగ నింక
నామనవిద్యాప్రౌఢి నీనవిలాసంబు తనభుజాబలం బనఁగ మఱియుఁ
దనఘనకీర్తిప్రతాపకాంతు లనంగ నీమసమానసాహితి యనంగ

*ఇట్టి ప్రయోగములు కవిత్రయేతరగ్రంథములందుఁ గ్వాచిత్కముగాఁ గనుపట్టుచున్నవి.

నావిక్రమవిరూఢి నా లక్ష్యములు మఱి యిసుదంతేసంస్కృతపదములపయిఁ
దెనుఁగుసమాసపుఁ దెఱఁగు లెఱింగింతు మునిపట్టి తరువాకు లనఁగ దంతి
కొమ్ములు సుకవిపల్కు నరాతిపోరు నా నెసఁగు షష్ఠ్యర్థమం దిటుల నింక
నమరు నదంతశబ్దముల కొక్కొక్కచోట దినవెచ్చ మనఁగను దినవహి యన
సంబంధషష్ఠియెసఁగుఁ దెన్గుపదముపై సంస్కృతపద ముప్ప సరవి నదియుఁ
గనిపించుఁ గొనశాఖ లన దొంగవిద్యనా వానకాల మనంగ వఱలు మఱియు
నూహింప నింతిమృదూక్తిమాధురి కన శవణిల్లు పాటపాటవ మన నిఁక
సంబంధషష్ఠి కెచ్చటను భ్రమ వచ్చు గురుపుమూటన సైన్యమురభటి యనఁ
దేటగా నిఁక నొప్పు స్త్రీలింగము తెనుఁగింపంగ నెంత సమాసమద్యమనుచుఁ
దతనాదకాళిందితటమున మహిమగలతమసతీరసికతయన నిఁక
ముల్లు వి ల్వ ల్లిలు బొమ్మ వెన్నను శబ్దములకెల్లఁ బైహలాను లకెడియ
పుచు జడ్డ లెల్లను బోవును వీనికి ములువగ విలువంపు లిలువడి పలు
వరుస కనుబొమ్మక్రేవ వెనువెంటనఁగ మిన్నునది యనుటకు మినునదన నిఁక
సంస్కృతమునఁ దెన్గు సమకూర్పనొప్పని తెఱఁగు లెఱింగింతుఁ దేటపడఁగ
ననిమిమనెలఁ తన నర్ణవకొడుకనఁ జనదు తొల్లిటివిధమ్మునఁ దగు నిఁక
సాముతమి యనంగఁ జదువుబాళి యనంగ సప్తమీతత్పురుషమయి యొప్పు
రహికెక్కు వరుసమీఱఁగ సప్తవిధకర్మధారయములు దెల్పెదను వినుండు
తగువిశేషణము భేదక మనఁగను విశేష్యమ్ము భేద్య మన నెసఁగు నెటు లన
అరిధరుండు హరినా నలికాక్షుఁడు హరుం డనఁగ నాఖ్యుఁడు బ్రహ్మనాఁగఁబొసఁగు
గుణిపదముఁపయిగ గుణమున్న నవ్విశేషణముమీఁదినికొర మణఁగుఁ గలుగు
నలువుగా నొకచోట నల్లనికలువనా నల్లకలువ యనఁ జల్లతావి
పచ్చసెల్లా మెల్లబంటు తెల్లకరినా సరవి మఱియుఁ గఱిచల్లడంబు
చలువగట్టన విశేషణపూర్వపదకర్మధారయం బగుచుఁ జెన్నారు మఱియు
నరయ నా యీ యేల యవల వర్ణాల్గొప్పుజాడలఁ గలుగును జడ్డ లొక్కట
రహిగ సూచించెద రలశషసహలను నక్షరములు దక్కు నది యెటులన
నాకాంత యక్కాంత యీకల్కి యిక్కల్కి యేయింతి యెయ్యింతి యిది యనంగ
నారాజు నాలక్ష్మి యాశౌరి యాషట్టు మాసామి యాహరి యనఁదగు నిఁకఁ
గన నుదంతంబులౌ కర్మధారయముల కచ్చుపైఁ దగ టును లాగమము ల
వును విచ్చుటాకులు పోతుటీఁగలు తళుటంపరలు గడుసుటసురు లనఁగ

నెసఁగు నద్దపుబిల్ల నిచ్చు నంబుజనేత్ర నాడించు నందాన నధికుఁ డనఁగ
దగు రేఫమీఁది యుత్వమ్ములకెల్ల వికల్పమ్ముగను టు వు గలిగియుండుఁ
జిగురుటాకనఁగను జిగురాకన వెనురుటాకనఁగను వెనురాకన మఱి
యలరుటమ్ము లనంగ నలరమ్ము లన నిటు లనువొందఁగా నుదాహరణము లగు
నీక్రియఁ దుత్వంబు రాకను బొమ్మరిల్లొదరిల్లనెడి రెండు పోలుచు నందు.
నరయంగఁ బొదరుటిల్లని చంద్రభానుచరిత్ర నొక్కెడ నుండె రీతిగ నిక
హల్లుపై నున్న నంత్యముకారమునకుఁ బునాదేశ మెచట నిత్యముగ వచ్చు
నిద్దంపుబరణినా నిగరంపుఁగెంపున పోఁడుగపున్నవలా యనంగ
గాటపుసన్నపుగాలి యనంగఁ జొక్కపుఁగమ్మ చొక్కపుంగమ్మ యనఁగ
సొబగొందు నిఁకఁ గొన్ని సుకవులు తెలియుఁడీ యదినుదంతమ్ములె యలరు నచ్చ
తెనుఁగునుడుగుల రెండును మూఁడు నాలు గై దా ఱేడు నెనిమిది యక్షరముల
పయి సంస్కృతపదంబు పరఁగు లక్ష్యములింకఁ గలికంఠుఁ డన వాఁడికొండములనఁ
గొమిరెవలుదకుచకుంభంబు లన నిడుదమధూళికన వెడఁదశర మనఁగ
నొగఁదాఁకెవేయిపున్నాలుదంతు లనంగ నలువదివేలుదివ్యాబ్దము లన
నప్పున్గఁదావినవాదనంబును నాఁగఁ గటికచీఁకటిదిండికరమన నిఁకఁ
గనఁగఁ గకార మొక్కటి వెలిగాఁగఁ గచటతపవర్గపంచకము పయిని
నమరియుండిన నకారము బిందు వగు నది జత్వంబుగాంచు నజ్జాడ వినుఁడు
క్రొన్ననునుడికిఁ దెన్గునఁ గ్రొత్త యను నెడఁ గ్రొంజాయ క్రొందళ్లు క్రొంబలి వనఁ
బరఁగు వకారంబు పై నున్న ద్విత్వంబు వచ్చి దాని కల క్రొవ్వాఁడి యనఁగ
నెగడు నిట్టుల మఱి నే యనునక్షరంబుచితార్థమును దెల్పుచుండు చోటఁ
బైవర్ణములకు ద్విత్వంబె కల్గి తనర్చు నెమ్మోము నెత్తావి నెన్నడ యనఁ
గనఁగ సంఖ్యావాచకముకారముపయిని దగువర్ణములకు ద్విత్వంబు వచ్చి
ముక్కన్ను ముచ్చిచ్చు ముత్త్రోవ మున్నాలు ముప్పది ముమ్మొన ము వ్వెలుఁ గన
నెసఁగును మఱియొక్కటిటులఁ బైవర్ణంబు ద్విత్వంబు గని డెబ్బదియనఁ బొల్చుఁ
దెలుఁగులఁ గెమ్ము చెమ్ము లరుణాఖ్యకుఁ జెల్లి పరఁగుచునుండును బాళి వినుఁడు
కెందామర లనంగఁ గెందలిరు లనంగఁ జెందమ్ము లనఁగను జెంగలు వనఁ
జేరను నుడొకటి పెద్దయనుట కగుఁ జేరోలగం బనఁ జేరుర మనఁ
దనరారు భద్రదంతావళంబు లటంచుఁ గొఱలు శ్రీవృతుకిఘోటకమ్ము

ఆంధ్రసాహిత్యపరిషత్తు—ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురము మహారాజా వారు. పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.

కీ. శే. శ్రీబొబ్బిలి మహారాజావారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షులు

జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్న పంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు,

దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయఁడుగారు (కోశాధ్యక్షులు.)

పెద్దాడ రామస్వామిగారు, ఎం. ఏ. ,,

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

...ఘాన్ గొడవర్తి జగన్నాథస్వామిగారు, ఎం. ఏ., ఎల్ టి.

...ర్భా వేంకటశివరామరాజుగారు, బి. ఏ., బి. యల్.

అళక్కి వేంకటాద్రిమయ్యగారు.

కేశవరపు కామరాజుగారు.

కోకా వేంకటసుబ్బారావు నాయఁడుగారు.

ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.

పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.

పిళ్ళారిసెట్టి రంగబ్రహ్మారావునాయఁడుగారు.

కాకినాడ—ఆంధ్రసాహిత్యపరిషత్తులో వెలకుదొరకు గ్రంథములు.

1	విప్రనారాయణచరిత్రము-చదలువాడ మల్లయ్యకవి	రు	0	8
2	కవిజనాశ్రయము-వేములవాడ భీమకవి	...	0	10
3	చంపూరామాయణము-ఋగ్వేదికవి వేంకటాచలపతికవి	...	1	0
4	నీతిసీసపద్యశతకము-తాళ్ళపాక పెదతిరుమలాచార్యుడు	...	0	2
5	జ్యోతిశ్శాస్త్రసారము-శ్రీమాన్ కపిస్థలం కృష్ణమాచార్యులుగారు	...	0	8
6	జ్ఞానప్రసూనాంబికాశతకము-శిష్టుసర్వశాస్త్రికవి	...	0	2
7	సర్వేశ్వరశతకము-యథావాక్కుల అన్నమయ్యగారు	...	0	2
8	యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము-జ. రామయ్యపంతులుగారు	...	0	8
9	కావ్యాలంకారచూడామణి-విన్నకోట పెద్దయకవి	...	0	8
10	చంద్రభానుచరిత్రము-తరిగొప్పుల మల్లనకవి	...	1	0
11	అకారాద్యముద్రిత గ్రంథసూచిక	...	0	8
12	ప్రాకృతభాషోత్పత్తి-శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	...	0	12
13	శివతత్త్వసారము-మల్లికార్జున పండితారాధ్యులు	...	0	12
14	Defence of Literary Telugu జయంతి రామయ్యపంతులుగారు	...	0	4
15	శివరాత్రిమాహాత్మ్యము-శ్రీనాథమహాకవి	...	0	12
16	ఆర్యభాషావిభాగము-శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	...	0	8
17	Dravidian Lexicography జయంతి రామయ్యపంతులుగారు	...	0	4
18	ప్రస్వరంగములు-కొత్తపల్లి సూర్యరావుగారు	...	0	8
19	నారసింహపురాణము—ఉత్తరభాగము-హరిభట్టు	...	1	0
20	మన్నారుదాస విలాసనాటకము—రంగాజమ్మ	...	0	8
21	జైమినిభారతము-వచనము-వేంకటకృష్ణప్పనాయకుడు	...	0	12
22	కాళిందీకన్యాపరిణయము (రెండుభాగములు) అహోబలపతి	...	1	0
23	రెడ్డినాటి రెండుశాసనములు	...	0	4
24	ఆంధ్రధాతుమాల—చిన్నయసూరి	...	0	12
25	శాసనపద్యమంజరి	...	0	12
26	శతకసముచ్చయము (1.2 భాగములు)	...	1	6
27	పరిషత్పుస్తకభాండాగారము. (ద్వితీయభాగము)	...	0	8
28	సూత్రాంధ్రవ్యాకరణములు—చిన్నయ్యసూరి	...	0	8
29	రసాభరణము—అనంతకవి.	...	0	8
30	చాటుధారాచమత్కారసారః- (సంస్కృతము)	...	0	8
31	ఉత్తరరామచరిత్రము-జయంతి రామయ్యపంతులుగారు	...	1	0
32	షోడశకుమారచరిత్రము-వెన్నెలకంటి అన్నయ	...	0	8
33	అమరుకము-సాంధ్రము-జయంతిరామయ్యపంతులుగారు	...	1	0
34	సాంబోపాఖ్యానము-రామరాజురంగప్పరాజు	...	1	0
35	హంససందేశము-కల్లూరి వేంకటరామశాస్త్రిగారు	...	0	2
36	సింహాసనద్వాత్రింశిక-ద్వితీయభాగము-గోపరాజకవి	...	0	12
37	రాయవాచకము	...	0	8
38	ఆంధ్రశబ్దచింతామణి-బాలసరస్వతీకృతాంధ్రటీకోపేతము	...	0	8

Printed by N. Achutaramiah at the Cocanada Printing works, Cocanada.